వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 89 విశాఖపట్నం, 12 జనవరి 2023 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## మధ్యప్రదేశ్ ఇండోర్‌లో ప్రారంభమైన ప్రపంచ పెట్టుబడిదారుల సమావేశం

### ప్రపంచ పెట్టుబడిదారుల సమావేశంలో బహుళ ప్రయోజనాలను వివరించిన ప్రధానమంత్రి

మధ్య ప్రదేశ్ లోని ఇండోర్ లో ఏర్పాటు చేసిన 'గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమిట్' ను ఉద్దేశించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు న ఒక వీడియో సందేశం మాధ్యం ద్వారా ప్రసంగించారు. మధ్య ప్రదేశ్ లో ఉన్న అనేక పెట్టుబడి అవకాశాల ను ఈ శిఖర సమ్మేళనం చాటిచెబుతోంది.

సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, మొదట ఇన్ వెస్టర్ లకు మరియు నవ పారిశ్రామికవేత్తల కు సాదర స్వాగత వచనాల ను పలికారు. అభివృద్ధి చెందినటువంటి భారతదేశాన్ని నిర్మించడం లో మధ్య ప్రదేశ్ యొక్క పాత్ర ను గురించి ఆయన ప్రముఖం గా ప్రస్తావించారు. "విశ్వాసం మొదలుకొని ఆధ్యాత్మికవాదం నుండి పర్యటన వరకుబీ అలాగే వ్యవసాయం మొదలుకొని విద్య మరియు నైపుణ్యాల అభివృద్ధి వరకు తీసుకుంటే మధ్య ప్రదేశ్ ఒక అపురూపమైన గమ్యస్థానం గా ఉంది" అని ఆయన అన్నారు. భారతదేశం యొక్క 'అమృత కాలం' తాలూకు స్వర్ణ యుగం ఆరంభమైపోయింది మరి అభివృద్ధి చెందినటువంటి ఒక భారతదేశాన్ని నిర్మించడం కోసం మనం అందరం కలిసికట్టు గా శ్రమిస్తున్నాం అని ప్రధాన మంత్రి అన్నారు. ప్రపంచం లో ప్రతి ఒక్క సంస్థ మరియు నిపుణుడు భారతదేశం పౌరు ల పట్ల విశ్వాసాన్ని పెంచుకోవడం పట్ల ప్రధాన మంత్రి ప్రసన్నత ను వెలిబుచ్చుతూ ఎప్పుడైతే మనం అభివృద్ధి చెందిన భారతదేశాన్ని గురించి మాట్లాడుకొంటూ ఉంటామో అప్పుడు అది కేవలం మన ఆకాంక్షే కాదు, ఇది భారతదేశం లో ప్రతి ఒక్క వ్యక్తి యొక్క సంకల్పం గా ఉంది" అని ప్రధాన మంత్రి అభివర్ణించారు.

ప్రపంచ సంస్థ లు వ్యక్తం చేస్తున్న బరోసా కు సంబంధించిన ఉదాహరణల ను ప్రధాన మంత్రి



ప్రస్తావిస్తూ, ఐఎమ్ఎఫ్ భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక వ్యవస్థ లో ఒక ఉజ్వలమైన బిందువు గా భావిస్తోంది, అలాగే ప్రపంచ సవాళ్ళ ను పరిష్కరించడం లో అనేక ఇతర దేశాల తో పోలిస్తే భారతదేశం మెరుగైన స్థితి లో ఉంది అని ప్రపంచ బ్యాంకు ఇప్పటికే పేర్కొంది అని ప్రధాన మంత్రి అన్నారు. భారతదేశాని కి గల బలమైన స్థూల ఆర్థిక పునాదుల ను గురించి ప్రధాన మంత్రి చెప్తూ, ఈ సంవత్సరం లో జి-20 కూటమి లో భారతదేశం అత్యంత వేగం గా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ ల సరసన నిలబడుతుంది అని ఒఇసిడి చెప్పింది అని వెల్లడించారు. మోర్గన్ స్టేన్ లీ ని ప్రధాన మంత్రి ఉట్టంకిస్తూ, భారతదేశం రాబోయే 4- 5 సంవత్సరాల లో ప్రపంచం లోని మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ గా నిలచే దిశ లో సాగుతున్నది అన్నారు. వర్తమాన దశాబ్దం ఒక్కటే కాకుండా యావత్తు శతాబ్ది భారతదేశాని ది అంటూ మెక్ కిన్ సే ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సిఇఒ) ప్రకటించారు అని కూడా ప్రధాన మంత్రి అన్నారు. "సంస్థ లు మరియు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ను పరిశీలిస్తున్న విశ్వసనీయమైన స్వరాల కు భారతదేశం పట్ల ఇది వరకు లేనటువంటి నమ్మకం ఏర్పడింది" అని ప్రధాన మంత్రి చెప్తూ, "గ్లోబల్ ఇన్ వెస్టర్ లు సైతం ఇదే తరహా ఆశాభావాన్ని కలిగివున్నారు" అని ప్రధాన మంత్రి అన్నారు. ఇన్ వెస్టర్ లలో చాలా మంది భారతదేశాన్ని వారి యొక్క పెట్టుబడి గమ్యస్థానం గా ఎంచుకొంటున్నారన్న ఒక ప్రతిష్టాత్మక అంతర్జాతీయ బ్యాంకు సర్వేక్షణ లో తేలినట్లు ప్రధాన మంత్రి వెల్లడించారు. "ప్రస్తుతం భారతదేశం అందుకొంటున్న ఎఫ్ డిఐ రికార్డుల ను ఛేదించే స్థాయి లో నమోదు అవుతోంది. మా మధ్య కు మీరు రావడం సైతం ఇదే భావన ను సూచిస్తోంది" అని కూడా ప్రధాన మంత్రి అన్నారు. దేశం పట్ల వ్యక్తం అవుతున్నటువంటి బలమైన ఆశావాదం తాలూకు ఖ్యాతి శక్తివంతమైన ప్రజాస్వామ్యం, యువత సంఖ్య అధికం గా ఉన్న దేశ జనాభా మరియు భారతదేశం లోని రాజకీయ స్థిరత్వం.. వీటిదే అని ఆయన అన్నారు. భారతదేశం నిర్ణయాలు జీవించడం లో సౌలభ్యాన్ని, వ్యాపార నిర్వహణ లో సౌలభ్యాన్ని పెంపొందింప చేస్తున్నాయి అని ఆయన నొక్కి చెప్పారు.

ఆత్మనిర్భర్ భారత్ ఉద్యమాన్ని గురించి ప్రధాన మంత్రి వివరిస్తూ, 2014 వ సంవత్సరం నాటి నుండి భారతదేశం 'రిఫార్మ్, ట్రాన్స్ ఫార్మ్ ఎండ్ పెర్ ఫార్మ్' ('సంస్కరించు, మార్పు చేయు మరియు చాటిచెప్పు) అనే మార్గాన్ని అనుసరిస్తూ పెట్టుబడి కి ఒక ఆకర్షణీయమైన గమ్యస్థానం గా మారింది అని తెలియ జేశారు. "వంద సంవత్సరాల లో ఒకసారి తలెత్తే సంకటం ఎదురైనప్పటికీ కూడాను మేం సంస్కరణ ల మార్గం లో సాగిపోతున్నాం" అని ప్రధాన మంత్రి అన్నారు.

(మిగతా 2లో)

## ధర్మాన ప్రసంగంపై విష్ణువర్ధన్ రెడ్డి ప్రశ్నలు




బీజేపీ కార్యా లయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శులు ఎస్. విష్ణు వర్ధన్ రెడ్డి, వేటుకూరి సూర్యనారాయణ రాజు, శ్రీ బి ట్రా వెంకట శివన్నారాయణ మాట్లాడారు.

బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, టిడిపి , జనసేనలు కలయిక అంశాల వారీగా కావచ్చు అన్నారు. ఎన్నికల పొత్తు కోసం అని ఎలా చెప్పగలమని అన్నారు. బిజేపి జనసేన కలిసి వున్నాయి అని స్పష్టం చేశారు. సీఎం జగన్ రానున్న ఎన్నికలలో 175 కి 175 స్థానాలు గెలుస్తామని ఉదరగొడుతున్నారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో చేసిన అబివృద్ధి ఏంటో చెప్పాలనీ డిమాండ్ చేశారు. ఆంధ్ర ప్రదేశ్ లో అభివృద్ధి కార్యకమలు చేసి బిజేపి ప్రజల్లోకి వెళ్తుంది అన్నారు. సీఎం జగన్ ఏ ఎజెండా తో 2024 ఎన్నికలకు వెల్లబోతున్నారో చెప్పాలన్నారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఎన్ని రాష్ట్రాలు చేయాలను కుంటోంది...విభజన రాజకీయాలు చేయాలనుకుంటున్నారా..అని ప్రశ్నించారు. మంత్రి ధర్మాన ప్రసాదరావు వ్యాఖ్యలు చూస్తుంటే అలానే ఉన్నాయి అన్నారు. ఒక సీనియర్ మంత్రి గా ఉన్న ధర్మాన ప్రసాదరావు ప్రాంతాలు మధ్య చిచ్చు పెట్టేలా మాట్లాడుతున్నారు అని అన్నారు. మంత్రి ధర్మాన వ్యాఖ్యలు వ్యక్తిగత వ్యాఖ్యలా, లేక వైసీపీ పార్టీ వ్యాఖ్యలా అనేది సీఎం జగన్ చెప్పాలి అన్నారు. మంత్రి ధర్మాన వ్యాఖ్యలు వ్యక్తిగతం అయితే ఆయన్ను వెంటనే మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలి అని డిమాండ్ చేశారు. మంత్రి ధర్మాన శ్రీకాకుళంలో ఎమి అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. ఆయన ధర్మాన ప్రసాదరావు కాదు అధర్మాన ప్రసాద్ అని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వం ఉత్తరాంధ్ర లో చేసిన అభివృద్ధి పై శ్వేత పత్రం విడుదల చేయాలి అని కోరారు. వైసీపీ లో ఉన్న మంత్రులు తీసేసిన తసీల్దార్ లాంటి వారు...పదవులు ఉన్న అధికారం లేదు అని అన్నారు. వైసీపీ నాయకులు రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసం విశాఖ లో రాజధాని అంటున్నారా అని ఆయన ప్రశ్నించారు. కేంద్రం ఇస్తున్న పథకాలకు పేరు మార్చి రాష్ట్ర ప్రభుత్వం తామే ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటుంది అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో పాలన లేదు వ్యాపారం మాత్రమే ఉందన్నారు. రాష్ట్రంలో కేంద్రీకృతమై అవినీతి జరుగుతుందన్నారు. రాష్ట్రంలో వైసీపీ పోవాలి..బీజేపీ రావాలి.. అప్పుడే అభివృద్ధి జరుగుతుంది అన్నారు.

బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ శివన్నారాయణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూములను ప్రభుత్వ భూములుగా మార్చి వారి చావులకు కారణం అవుతుంది అన్నారు. రాష్ట్రంలో రెవెన్యూ శాఖ అవినీతిమయం అయింది అని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను

(మిగతా 2లో)

## శంకర్ ఫౌండేషన్‌కు స్వామీజీ ప్రశంసలు





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖలోని ఖ్యాతిగాంచిన శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి 4 లక్షల కంటి ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా బుధవారం నాడు నాయుడు తోటలోని ఆ సంస్థ ప్రాంగణంలో విజయోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దైవాంశ సంభూతులైన విశాఖ శారదాపీఠం స్వామీజీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి, ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి విచ్చేశారు. స్వామీజీలకు శంకర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ మరియు ముఖ్య కార్యనిర్వహణాధికారి కె.బి.ఎన్. మణిమాల ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ ఎ.విజయ్‌కుమార్, మరొక ట్రస్టీ ఎ.కృష్ణకుమార్, పౌర సంబంధాల అధికారి కమ్మెళ్ల బంగార్రాజు, వైద్యుల బృందం, శంకర్ ఫౌండేషన్ సిబ్బంది, కంటి చికిత్స పొందుతున్న వారు ఘనంగా స్వాగతం పలికారు.

శంకర్ ఫౌండేషన్ చేస్తున్న వైద్య సేవలను గురించి స్వామీజీలు క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామీజీ ఫౌండేషన్ నిర్వాహకులను, సిబ్బందిని ఆశీర్వదిస్తూ వారి సేవలను అభినందించారు. మానవ సేవయే మాధవ సేవ అని, బీద సాదలకు ఉచితంగాను, మధ్య తరగతి వారికి నామమాత్రపు రుసుములతోను కంటి వైద్య చికిత్సలు అందిస్తున్న అతిగొప్ప సంస్థగా శంకర్ ఫౌండేషన్‌ను గుర్తిస్తున్నామని, ఎంతో వినమ్రతతో, బాధ్యతతో ఈ ఫౌండేషన్ ద్వారా సేవలు అందిస్తున్న నిర్వాహక మండలి, వైద్యులు, ఇతర సిబ్బందిని అభినందిస్తున్నానని వారికి ఉజ్వల భవిష్యత్తు లభించేలా దీవిస్తున్నామని స్వామీజీ అన్నారు. శంకర్ ఫౌండేషన్ ఆపరేషన్స్ ఏజీఎం కె.వి.వేణుగోపాల్ స్వామీజీలకు శంకర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాల గురించి ప్రత్యక్షంగా వివరించారు. పౌర సంబంధాల అధికారి బంగార్రాజు

(మిగతా 2లో)

## చిరు వ్యాపారులకు వడ్డీలేని రుణాలు : సీఎం

**తాడేపల్లి:** చిరు వ్యాపారులు వాళ్ల కష్టంపైనే ఆధారపడతారని, అందుకే వాళ్లకు అండగా నిలిచామని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో జగనన్న తోడు పథకంలో భాగంగా.. చిరువ్యాపారులకు వడ్డీలేని రుణాల నగదు జమ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

చిరు వ్యాపారులు వారి కష్టంపైనే ఆధారపడతారు. వాళ్లు సమాజానికి గొప్ప మేలు చేస్తున్నారు. అందుకే వాళ్ల పెట్టుబడికి భరోసా కల్పిస్తున్నాం. చిరు వ్యాపారుల జీవనోపాధికి అండగా జగనన్న తోడు పథకం నిలుస్తోంది. ఒక్కో వ్యాపారికి ఎలాంటి గ్యారెంటీ లేకుండానే రూ.10వేల వరకు వడ్డీలేని రుణం అందిస్తున్నాం. కొత్తగా 3.95 లక్షల మంది చిరు వ్యాపారులకు కొత్తగా రూ.395 కోట్ల రుణాలు అందిస్తున్నామని సీఎం జగన్ తెలిపారు.

ఇప్పటిదాకా 15,31,347 మందికి.. రూ.2,406 కోట్ల వడ్డీ లేని రుణాలు అందించినట్లు వివరించారాయన. గత



ఆరు నెలలకు సంబంధించి రూ.15.17 కోట్లు వడ్డీ రీయింబర్స్‌మెంట్ చేసినట్లు తెలిపారు. లబ్ధిదారుల్లో 80 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలే ఉన్నారని ఉద్ఘాటించారాయన.

"పాదయాత్రలో.. తోపుడు బండ్ల వ్యాపారుల కష్టాలు చూశాను. వాళ్లు సమాజానికి గొప్ప మేలు చేస్తున్నారు. అందుకే వాళ్ల పెట్టుబడి కష్టం కావొద్దనే జగనన్న తోడు పథకం తీసుకొచ్చాం. లబ్ధిదారుల పూర్తి వడ్డీ కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది. లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో ఈరోజే ఈ వడ్డీని జమ చేస్తున్నాం" అని సీఎం జగన్ వెల్లడించారు. అర్హత ఉండి కూడా పథకం అందుకోని వారు ఉంటే.. వారికి కూడా లబ్ధి చేకూరుస్తామని స్పష్టం చేశారు సీఎం జగన్.

ఏపీలో చిరువ్యాపారులకు సంక్రాంతి ముందుగానే వచ్చేసింది. పెట్టుబడి రుణంతో అండగా నిలుస్తూ.. ఆర్థికంగా వాళ్లు నిలదొక్కుకునేందుకు జగనన్న తోడు పథకం ఎంతగానో ఆసరాగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో.. ఆరో విడుత నగదును సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో బటన్ నొక్కి జమ చేశారు. అంతకు ముందు పలువురు చిరువ్యాపారులు ఈ పథకం వల్ల తాము ఎలా బాగుపడ్డామనేది వివరించగా.. సీఎం జగన్ సంతోషించారు.

ఇక ఈ కార్యక్రమంలో సంబంధిత మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గత నాలుగేళ్లలో సీఎం జగన్ ప్రభుత్వం.. చిరువ్యాపారులకు జగనన్న తోడు పథకం ద్వారా ఎలా అండగా నిలబడిందనేది ఈ సందర్భంగా వాళ్లు సీఎం జగన్‌కు వివరించారు. వివిధ జిల్లాల

(మిగతా 2లో)

## సింహగిరిపై సంక్రాంతి శోభ

- భోగి రోజు భారీగా భక్తుల రాక
- 16న గజేంద్ర మోక్షం
- ఏర్పాట్లు పర్యవేక్షించిన ధర్మకర్తల మండలి సభ్యులు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సింహగిరికి సంక్రాంతి శోభ నెలకొంది. సింహచలం శ్రీ వరహాలక్ష్మీ నృసింహ స్వామిని సాధారణ రోజుల కంటే పండుగ సమయంలో దర్శించుకోవడానికి పెద్ద ఎత్తున భక్తులు తరలిరానున్నారు. అందులో భోగి పర్వదినానికి, కనుమ రోజు కొండ దిగువున ఉద్యానవనంలో నిర్వహించే గజేంద్ర మోక్షం ఉత్సవానికి భారీగా భక్తులు తరలిరానున్నారు. ఈ నేపథ్యంలోనే సింహగిరితో పాటు, కొండ దిగువునా ఆలయ వర్గాలు భారీ ఏర్పాట్లు చేస్తున్నాయి. బుధవారం సింహచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు, దినేష్‌రాజు, శ్రీదేవి వర్మ, సువ్వాడ శ్రీదేవి తదితరులు భక్తులకు కల్పిస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. సింహగిరిపైన సంక్రాంతి ఉట్టిపడే విధంగా ఆలయ వర్గాలు అనేక ఏర్పాట్లు చేస్తున్నాయి. దీంతో పాటు భోగి మంటలు, రంగవల్లులు,. బొమ్మల కొలువ, పల్లె వాతావరణం తలిపించే విధంగా ధాన్యం మేటలు, ఎద్దుల బండ్లు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దులు విన్యాసాలు ఏర్పాట్లు చేసే క్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు ఆయా ప్రాంతాలను పరిశీలించారు. కనుమ రోజు గజేంద్రమోక్షం ఉత్సవానికి సింహాద్రినాథుడు మెట్ల మార్గం ద్వారా కొండ దిగువకు రానుండటంతో ఆలయ ఇన్‌చార్జి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబుతో కలసి మెట్ల మార్గాన్ని పరిశీలించారు. మెట్లకు ఆనుకుని వరద నీటి కాలువను అక్కడ చేపట్టాల్సిన

(మిగతా 2లో)

## జిఓ నెంబర్ 1ను సమర్థించి రౌండ్ టేబుల్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రజల ప్రాణాలకు రక్షణ కవచంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నెంబర్ 1 నిలుస్తుందని మేధావులు అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం ఏయూ టిఎల్ఎన్ సభామందిరం వేదికగా ఆంధ్రవిశ్వవిద్యాలయం, విశాఖ నగర మేధావుల వేదిక నిర్వహించిన 'ప్రజల ప్రాణాలకు రక్ష జి.ఓ నెంబర్ 1' రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రజల ప్రాణాలను రక్షించాలనే ఏకైక లక్ష్యంతో తీసుకువచ్చిన జిఓ నెంబర్ 1ని తామంతా స్వాగతిస్తున్నామని స్పష్టం చేసారు. ఈ సందర్భంగా ఏయూ అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ మాట్లాడుతూ జిఓ నెంబర్ 1 ఎవరి స్వేచ్ఛను హరించలేదని, మన బాధ్యతను గుర్తుచేసిందన్నారు.ఈ జిఓను వ్యతిరేకించడం మన బాధ్యతను మనం విస్మరించడంతో సమానమన్నారు. ఇటీవల జరిగిన కందుకూరు, గుంటూరు సంఘటనల్లో ప్రాణాలో కోల్పోయిన వారిని మనం వెనక్కి తీసుకురాలేమన్నారు. జి.ఓను రాజకీయ కోణంలో చూడటం మానుకోవాలన్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం, ఇబ్బంది కలగకుండా చూసేవిధంగా ఈ జి.ఓ పనిచేస్తుందన్నారు.

ఏయూఆర్ట్స్, కామర్స్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీరామ మూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదుకోట్ల మందికి మేలు చేసే విధంగా చట్టాలు చేస్తారన్నారు. 1861 నుంచి నేటి వరకు ఎటువంటి మార్పులు చేయబడలేదన్నారు. ఈ చట్టానికి ఉన్న ప్రాధాన్యత నేపథ్యంలో గతంలో పనిచేసిన ఏ ప్రభుత్వం మార్పు చేయడం జరగలేదన్నారు. కేవలం కొందరిని బాధపెట్టడానికి, అపడానికి ఈ చట్టాన్ని తీసుకురావడం జరగలేదన్నారు. మన స్వేచ్ఛ ఇతరులను బాధపెట్టకూడదన్నారు. ప్రజల ప్రాణాలకు నష్టం జరగకుండా సమావేశాలు పెట్టుకోవచ్చునని చట్టం స్పష్టం చేస్తోందన్నారు. దీనిని వక్రీకరిస్తూ ఎమర్జెన్సీని తలపిస్తోందని ప్రచారం చేయడం సరికాదన్నారు.

బిసిడిఈ సమన్వయకర్త ఆచార్య ఎన్.ఏ.డి పాల్ మాట్లాడుతూ ర్యాలీలు, సభలు నిర్వహించవద్దని ప్రభుత్వం ఎక్కడా చెప్పలేదన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ర్యాలీలు, సభలు నిర్వహించుకోవాలని జిఓ నెంబర్ 1 స్పష్టం చేస్తోందన్నారు. రాజకీయ కక్షసాధింపుగా జిఓ.నెంబర్ 1ని తీసుకురాలేదనే విషయం గుర్తించాలన్నారు. ప్రాణనష్టం జరిగిన కుటుంబాలకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు.

ఏయూ కామర్స్‌మేనేజ్‌మెంట్ విభాగం గౌరవ ఆచార్యులు పి.విశ్వనాథం మాట్లాడుతూ విమర్శించే వ్యక్తులు ముందుగా చట్టాన్ని చదవాలన్నారు. వాస్తవాలు, నిజాలను తెలుసుకునే ప్రయత్నం జరగాల్సిన

(మిగతా 2లో)

## జె. కె. హై స్కూల్ విద్యార్థులకు ప్రిన్సిపాల్‌చే బహుమతులు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జె.కె.హై స్కూల్ సెక్టార్ -7 నందు సంక్రాంతి సంబరాలలో భాగంగా పాఠశాల విద్యార్థినులచే ముగ్గుల పోటీ పాఠశాల ఆవరణం నందు యాజమాన్యం వారు ఘనంగా నిర్వహించారు . విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులతో హాజరై ఉత్సాహంగా పోటీలో పాల్గొని ముగ్గుల ప్రాధాన్యతను వివరిస్తూ , ప్రత్యేకంగా గణిత శాస్త్ర సాంకేతికాలు , సూత్రాలను రంగు , రంగు డిజైన్లతో ముగ్గులు వేసి అబ్బుర పరచి అందరినీ ఆకట్టుకున్న విధముగా ముగ్గులు వేసి ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.వి. జయ కుమార్ చేతులు మీదుగా అందజేశారు. ఉపాధ్యాయులు ఎస్.పద్మ , సి.జ్యోతి , ఎన్. కృష్ణకుమారి , సెల్వీ , కె. అనిల్ కుమార్ , టి. సాయికుమార్ పాల్గొన్నారు . మొదటి బహుమతి : ఉద్వైత, రాజేశ్వరి , హన్సిక, మోహన్ జ్యోతి , రాధిక రెండవ బహుమతి : శ్రీవల్లి, .కీర్తన . హన్సిని మూడవ బహుమతి :. ప్రియాంక,.శిరీష . భార్గవి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విశాఖ చేరుకున్న 'వందే భారత్ ఎక్స్‌ప్రెస్' రైలు






**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తెలుగు రాష్ట్రాలు ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'వందేభారత్ ఎక్స్‌ప్రెస్' రైలు తొలిసారిగా విశాఖ రైల్వే స్టేషన్‌కు చేరుకుంది. నిర్వహణ పర్యవేక్షణలో భాగంగా బుధవారం రైల్వే స్టేషన్‌కు ఈ రైలును రప్పించారు. పూర్తిగా చైర్ కార్ బోగీలున్న ఈ రైలు అత్యంత వేగంగా గమ్యస్థానాలకు చేర్చుతుందని, అందువల్లే వందే భారత్ రైలుకు ప్రయాణికుల తాకిడి అధికంగా ఉంటుందని భావిస్తున్నారు. ఈ రైలు ప్రయాణం సౌకర్యవంతంగా ఉంటుందని, 8.40గంటల్లోనే విశాఖ నుంచి సికింద్రాబాద్ చేరుకుంటుందని విశాఖ రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ సురేష్ తెలిపారు.

ఇక్కడి నుంచి ఈ రైలును నిర్వహణ పర్యవేక్షణ నిమిత్తం న్యూ కోచింగ్ కాంప్లెక్స్‌కు పంపించారు. లోకో పైలెట్ క్యాబిన్‌కు అనుసంధానంగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఈ రైలు మొత్తం ఉంది. లోకో పైలెట్ ఆధీనంలో కోచ్‌ల ద్వారాలు తెరుచుకునే, మూసివేసే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేశారు. ప్రయాణికుల అత్యవసర సహాయం కోసం ద్వారం వద్ద టాక్ బ్యాక్ సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. విశాలమైన టాయిలెట్ ఈ కోచ్ ప్రత్యేకత. ప్రయాణికులకు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చేందుకు రైల్వే శాఖ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. త్వరలో ప్రధాని నరేంద్రమోదీ చేతుల మీదుగా ప్రారంభం కానున్న వందే భారత్ రైలును సికింద్రాబాద్-విశాఖపట్నం, విశాఖపట్నం-సికింద్రాబాద్ మధ్య నడపనున్నారు. సికింద్రాబాద్ నుంచి బయలుదేరే ఈ రైలు వరంగల్, ఖమ్మం, విజయవాడ, రాజమండ్రి మీదుగా విశాఖపట్నం చేరుకుంటుందని అధికారులు తెలిపారు. చెన్నైలోని ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసీఎఫ్)లో తయారయ్యే వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లకు గరిష్ఠంగా 180 కి.మీ. వేగంతో ప్రయాణించే సామర్థ్యం ఉంది. ఇవి ఇప్పటివరకు నాలుగు పట్టాలెక్కాయి. అయిదోది మైసూర్-బెంగళూరు-చెన్నై రైలు గతేడాది నవంబర్ 10న పట్టాలు ఎక్కింది. దక్షిణ భారతానికి ఇదే తొలి రైలు.

**పంచాంగం**

గురువారం 12-01-2023
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత ఋతువు
పుష్య మాసం

| | |
|---|---|
| తిథి | : బ. పంచమి ప. 01.30 |
| నక్షత్రం | : పుబ్బ ఉ. 11.38 |
| వర్జ్యం | : రా. 07.18 ల 09.00 వ |



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

## కృష్ణ గ్రామర్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ పదవ వార్డు, శ్రీకృష్ణ గ్రామర్ లో సంక్రాంతి పండగను పురస్కరించుకుని స్కూల్ అధినేత ముని మోహన్ కృష్ణ ఆధ్వర్యంలో సంబరాలు అంగరంగ వైభవంగా బుధవారం నిర్వహించారు. సంక్రాంతి పండుగను ఏ విధంగా పల్లెటూరులో జరుపుకుంటారో పిల్లలకు వేషాలు వేయించి కళ్ళకు కట్టినట్లుగా చూపించారు. అద్భుత పరిచే విధంగా డాన్సులు చేయించారు. ప్రతి ఏటా ఈ స్కూల్ ప్రిన్సిపల్ అన్ని పండగలకు జాతి భేదం లేకుండా ఇటువంటి కార్యక్రమాలు పిల్లలు ద్వారా చేయించి అందరి మన్ననలు పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలి




**పరవాడ, (విశాఖ సమాచారమ్):** మండల కేంద్రమైన పరవాడలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు సిహెచ్ దేవి మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని అంగన్వాడీలకు పేస్ యాప్ రద్దు చేయాలని అన్నారు. పర్యవేక్షణ పేరుతో వేధింపుల ఆపాలి ,వైయస్సార్ సంపూర్ణ పోషణ మెను చార్జీలు పెంచాలని, గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేయాలి, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలనీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని, యాతనంలో సగభాగం పెన్షన్ ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. సీనియారిటీ ప్రకారం వేతనాలు ఇవ్వాలని, సూపర్వైజర్ పోస్టుల్లో వయోపరిమితి తొలగించాలన్నారు. హెల్పర్ ప్రమోషన్లను వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలన్నారు.300 జనాభా దాటిన మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్ గా మార్చాలన్నారు. వర్కర్లతో సమానంగా మినీ టీచర్ కు వేతనాలు చెల్లించాలని, మినీ సెంటర్లను వర్కర్లను మెయిన్ వర్కర్లుగా తీసుకోవాలని అదనంగా వేతనం ఇవ్వాలని, లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలని, ఆయిల్ కందిపప్పు క్వాంటిటీ పెంచాలన్నారు. ర్యాలీలు సభలు నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన దుర్మార్గమైన జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు కుమారి, నీలిమ, శాంతి ,వెంకటి లక్ష్మి, స్వాతి, అరుణ, రామలక్ష్మి, ముత్యాలమ్మ,రాణి తదితరులు పాల్గొన్నారు.

## అపోలో ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** ఇటీవల ఆరిలోవ అపోలో ఆసుపత్రిలో సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ , హెచ్.ఓ.డి డాక్టర్ అబ్దుల్ డి. ఖాన్ పద్మావతి(52) అనే మహిళకు ఎడమ పాదం అన్ని వేలు వంకర తిరిగి పాదం చిట్లిపోవడంతో ఆ పాదాన్ని అతి క్లిష్టమైన ఎముకుల సవరణ చేసి శాస్త్ర పద్ధతి ద్వారా విజయవంతంగా నిర్వహించామని అపోలో ఆసుపత్రిలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వేలు వైకల్యాన్ని పూర్తిగా సరి చేసి ఇన్ఫెక్షన్ సోకిన చిన్న వేలు ఎముక తొలగించాము. రోగి పూర్తిగా కోలుకున్న తర్వాత మరుసటి రోజు డిశ్చార్జ్ చేసామని చెప్పారు. ఏపీ రాష్ట్రంలో స్టేయిన్స్ బై, హనేష్ విధానం ద్వారా అన్ని వేలు వైకల్యాన్ని సరి చేయడం ఇదే తొలిసారి అని అన్నారు. రోగి అతని కుటుంబం డాక్టర్. ఖాన్ కు అపోలో ఆసుపత్రి మేనేజ్మెంట్ కృతజ్ఞతలు తెలిపారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### మధ్యప్రదేశ్ ఇండోర్‌లో ప్రారంభమైన ప్రపంచ పెట్టుబడిదారుల సమావేశం

గడచిన ఎనిమిది సంవత్సరాల లో సంస్కరణ ల స్థాయి మరియు వేగం నిరంతరాయం గా వృద్ధి చెందుతూ వచ్చినట్లు ప్రధాన మంత్రి పేర్కొంటూ, "ఒక స్థిరమైన ప్రభుత్వం, ఒక నిర్ణయాత్మక శక్తి కలిగిన ప్రభుత్వం, సరి అయినటువంటి ఉద్దేశ్యాల తో సాగే ప్రభుత్వం అభివృద్ధి ని మునుపు ఎన్నడూ ఎరుగనంత వేగం గా చేసి చూపిస్తుంది" అని వ్యాఖ్యానించారు. బ్యాంకింగ్ రంగం లో మూలధన పునర్ వ్యవస్థీకరణ మరియు పాలన సంబంధి సంస్కరణల ను గురించి ఉదాహరిస్తూ, ఐబిసి వంటి ఆధునిక పరిష్కార యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం, జిఎస్ టి రూపం లో 'వన్ నేశన్, వన్ ట్యాక్స్ ' వంటి ఒక వ్యవస్థ ను నెలకొల్పడం, కార్పొరేట్ టాక్స్ ను ప్రపంచ దేశాల లో స్పర్థాత్మకమైంది గా తీర్చిదిద్దడం, సావ్ రిన్ వెల్థ్ ఫండ్స్ ను మరియు పెన్షన్ ఫండ్స్ ను పన్ను పరిధి లో నుండి మినహాయించడం, అనేక రంగాల లో 100 శాతం ఎఫ్ డిఐ ని ఆటోమేటిక్ రూట్ గుండా అనుమతించడం, స్వల్ప ఆర్థిక పొరపాటుల ను అపరాధాల పరిధి నుండి తప్పించడం, ఆ తరహా సంస్కరణ ల ద్వారా పెట్టుబడి మార్గం లో ఎదురయ్యే ఆటంకాల ను తొలగించడం గురించి ప్రస్తావించారు. భారతదేశం తన ప్రైవేటు రంగం యొక్క బలం పైన సమానమైన రీతి లో ఆధారపడుతూ ఉన్న సంగతి ని కూడా ఆయన స్పష్టం చేశారు. ప్రైవేటు రంగం యొక్క ప్రవేశాని కి అనువు గా రక్షణ, గనులు మరియు అంతరిక్షం ల వంటి పలు వ్యూహాత్మక రంగాల తలుపుల ను తెరవడం జరిగిందని ఆయన తెలియ జేశారు. డజన్ ల సంఖ్య లో ఉన్న శ్రమ చట్టాల ను 4 కోడ్ లుగా క్రోడీకరించడమైందని, ఇది ఒక ప్రధానమైన చర్య అని కూడా ఆయన చెప్పారు. నియమాల ను అనుసరించడం లో ఉన్న ఇబ్బందుల ను తగ్గించడం కోసం కేంద్రం స్థాయి లో, రాష్ట్రాల స్థాయి లో ఇదివరకు ఎన్నడూ లేని స్థాయి లో ప్రయాస లు కొనసాగుతూ ఉన్నాయి. దాదాపు గా 40,000 నియమాల పాలన సంబంధి అగత్యాల ను గత కొన్నేళ్ళ లో రద్దు చేయడం జరిగింది అని ప్రధాన మంత్రి వెల్లడించారు. "నేశనల్ సింగిల్ విండో సిస్టమ్ ను మొదలుపెట్టడం తో, ఈ వ్యవస్థ లో ఇంతవరకు ఇంచుమించు 50 వేల అనుమతుల ను ఇవ్వడమైంది" అని ప్రధాన మంత్రి చెప్పారు.

పెట్టుబడి అవకాశాల లో వృద్ధి కి కారణమయ్యేటటువంటి నవీన మరియు బహుళ విధ మౌలిక సదుపాయాల కల్పన పథకాల ను గురించి ప్రధాన మంత్రి ప్రముఖం గా పేర్కొంటూ, రాజమార్గాల నిర్మాణం తాలూకు వేగం అనేది గడచిన 8 సంవత్సరాల లో రెండింత లు అయిందిబీ అంతేకాదు, దేశం లో కార్యకలాపాల ను మొదలుపెట్టిన విమానాశ్రయాల సంఖ్య కూడా పెరిగింది అని ప్రధాన మంత్రి వివరించారు. భారతదేశం లో నౌకాశ్రయాల సరకుల హ్యాండిలింగ్ సామర్థ్యం తో పాటు టర్న్ అరౌండ్ టైము కూడా ఇదివరకు ఎన్నడు లేనంత గా మెరుగుపడిన విషయాన్ని కూడా ప్రధాన మంత్రి వివరించారు. డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్స్, ఇండస్ట్రియల్ కారిడార్స్, ఎక్స్ ప్రెస్ వేస్, లాజిస్టిక్స్ పార్క్ స్.. ఇవి అన్నీ న్యూ ఇండియా యొక్క గుర్తింపు గా మారుతున్నాయి అని ప్రధాన మంత్రి అన్నారు. పిఎమ్ గతిశక్తి ని గురించి ఆయన మాట్లాడుతూ, అది భారతదేశం లో మౌలిక సదుపాయాల నిర్మాణాని కి గాను ఉద్దేశించిన ఒక జాతీయ వేదిక. నేశనల్ మాస్టర్ ప్లాన్ అనే రూపాన్ని అది సంతరించేసుకొంది అని ఆయన అన్నారు. దీని లో ప్రభుత్వాల కు, ఏజెన్సీల కు మరియు ఇన్వెస్టర్ లకు సంబంధించిన నవీకరించిన సమాచారం లభ్యమవుతోంది అని కూడా ఆయన చెప్పారు. "భారతదేశాన్ని ప్రపంచం లో అత్యంత స్పర్థాత్మకత కలిగిన లాజిస్టిక్స్ బజారు గా తీర్చిదిద్దాలి అనే ధ్యేయం తో మేం మా యొక్క నేశనల్ లాజిస్టిక్స్ పాలిసీ ని అమలు లోకి తీసుకు వచ్చాం" అని ప్రధాన మంత్రి అన్నారు.

దేశం లో డిజిటల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ను గురించి ప్రధాన మంత్రి వివరిస్తూ, స్మార్ట్ ఫోన్ డేటా వినియోగం లో, గ్లోబల్ ఫిన్ టెక్ లో మరియు ఐటి-బిపిఎన్ అవుట్ సోర్సింగ్ డిస్ట్రిబ్యూశన్ లో భారతదేశం ఒకటో స్థానం లో ఉంది అని వెల్లడించారు. భారతదేశం ప్రపంచం లో మూడో అతి పెద్ద విమానయానం మరియు ఆటో బజారు గా కూడా ఉంది అని ఆయన అన్నారు. ప్రపంచ వృద్ధి తాలూకు తదుపరి దశ కు ఉన్న ప్రాముఖ్యాన్ని గురించి ప్రధాన మంత్రి స్పష్టం చేస్తూ, ఒక పక్క భారతదేశం ప్రతి గ్రామాని కి ఆప్టికల్ ఫైబర్ నెట్ వర్క్ ను అందిస్తోంది, మరోపక్క 5జి నెట్ వర్క్ ను శరవేగం గా విస్తరింప చేస్తోంది కూడా అని తెలిపారు. 5జి, ఇంటర్ నెట్ ఆఫ్ థింగ్స్, ఇంకా ఆర్టిఫిశల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) ల అండ తో ప్రతి ఒక్క పరిశ్రమ కు, వినియోగదారు కు కొత్త అవకాశాల ను కల్పించడం జరుగుతోంది అని ఆయన అన్నారు. మరి దీనితో భారతదేశం లో వృద్ధి తాలూకు గతి వేగవంతం అవుతుంది అని ఆయన చెప్పారు.

తయారీ జగతి లో భారతదేశం యొక్క బలం చాలా వేగం గా వృద్ధి చెందుతున్న అంశాన్ని ప్రధాన మంత్రి ప్రస్తావించి, దీని తాలూకు ఖ్యాతి ఉత్పత్తి తో ముడిపెట్టిన ప్రోత్సాహక పథకాల కు దక్కుతుందన్నారు. పిఎల్ఐ స్కీముల లో భాగం గా 2.5 లక్షల కోట్ల రూపాయల కు పైగా విలువ కలిగిన ప్రోత్సాహకాల ను ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ పథకానికి ప్రపంచం అంతటా తయారీదారు సంస్థల లో మంచి ఆదరణ లభిస్తుండడాన్ని గురించి ప్రధాన మంత్రి పేర్కొంటూ, ఇంతవరకు మధ్య ప్రదేశ్ లో వేరు వేరు రంగాల లో వందల కోట్ల రూపాయల పెట్టుబడి తో 4 లక్షల కోట్ల రూపాయల విలువ కలిగిన ఉత్పత్తి జరిగిందని పేర్కొన్నారు. మధ్య ప్రదేశ్ ను ఒక పెద్ద ఔషధ నిర్మాణ నిలయం గాను, వస్త్ర ఉత్పత్తి కేంద్రం గాను నిలబెట్టడం లో పిఎల్ఐ స్కీము కు ఉన్న ప్రాముఖ్యాన్ని గురించి ఆయన ప్రస్తావించారు. "పిఎల్ఐ స్కీము నుండి గరిష్ఠ ప్రయోజనాన్ని అందుకోవలసింది గా మధ్య ప్రదేశ్ కు విచ్చేస్తున్న ఇన్వెస్టర్ లకు నేను వి జ్ఞప్తి చేస్తున్నాను" అని ప్రధాన మంత్రి అన్నారు.

గ్రీన్ ఎనర్జీ కి సంబంధించి భారతదేశాని కి ఉన్నటువంటి ఆకాంక్షల ను గురించి ప్రధాన మంత్రి స్పష్టం చేస్తూ, గ్రీన్ హైడ్రోజన్ మిశన్ కు ప్రభుత్వం కొద్ది రోజుల కిందటే ఆమోదాన్ని తెలిపిందని, ఈ మిశన్ తో దాదాపు గా 8 లక్షల కోట్ల రూపాయల మేరకు పెట్టుబడి అవకాశాల కు ఆస్కారం ఉందన్నారు. ఇది పెట్టుబడుల ను ఆకర్షించడానికి భారతదేశాని కి లభించిన ఒక అవకాశం మాత్రమే కాక గ్రీన్ ఎనర్జీ పరం గా ప్రపంచం లో ఉన్న డిమాండు ను తీర్చడాని కి సంబంధించిన అవకాశం కూడాను అని ఆయన అన్నారు. ఈ మహత్వాకాంక్ష భరిత మిశన్ లో ఇన్వెస్టర్ లు వారి భూమిక ఏమిటన్నది గుర్తెరగాలి. ఎందుకంటే ఈ ఉద్యమం లో భాగం గా వేల కోట్ల రూపాయల విలువైన ప్రోత్సాహకాల ను ఇవ్వజూపడం జరుగుతోంది అని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. ఆరోగ్యం, వ్యవసాయం, పోషణ, నైపుణ్యాలు మరియు నవీన ఆవిష్కరణ లు వంటి రంగాల లో అనేకమైన అవకాశాలు ఉన్నాయి. మరి భారతదేశం తో చేతులు కలిపి ఒక నవీనమైనటువంటి గ్లోబల్ సప్లయ్ చైన్ ను నిర్మించవలసిన అవసరం ఎంతైనా ఉంది అని సూచిస్తూ ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని ముగించారు.

### ధర్మాన ప్రసంగంపై విష్ణువర్ధన్ రెడ్డి ప్రశ్నలు

ఇబ్బంది పెట్టే చర్యలు చేస్తుంది అని విచారం వ్యక్తం చేశారు. 22ఏ లో ఉన్న రైతుల భూములను వెంటనే విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు.

బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ సూర్యనారాయణ మాట్లాడుతూ, హిందూ దేవాలయాలకు భక్తులు వెళ్లకుండా రేట్లను రాష్ట్ర ప్రభుత్వం విపరీతంగా పెంచుతుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. తిరుపతి లో అద్దె గదుల రేట్లు భారీగా పెంచారు అన్నారు. దీనిని బీజేపీ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దీనిపై అన్ని జిల్లాల కలక్టరేట్ ల వద్ద నిరసన కార్యక్రమాలు చేసి కలెక్టర్లుకు వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు ను కాపాడడటం లో ప్రభుత్వం విఫలం అయిందన్నారు. హిందూ దేవలయాలపై దాడులు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదు అన్నారు. ప్రతిపక్షాల గొంతు నొక్కి ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంది అన్నారు.

మీడియా సమావేశంలో బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు శ్రీ ఎం రవీంద్ర, కోనసీమ జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీ చిట్టిబాబు, నగర ప్రధాన కార్యదర్శి శ్రీ దిలీప్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

### చిరు వ్యాపారులకు వడ్డీలేని రుణాలు : సీఎం

కలెక్టరేట్ల నుంచి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి (పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ) బూడి ముత్యాలనాయుడు, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, సీఎస్ డాక్టర్ కే ఎస్ జవహర్ రెడ్డి, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, గ్రామ, వార్డు సచివాలయాలశాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, ఇతర ఉన్నతాధికారులు, ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ (ఏపీ) నవనీత్ కుమార్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు హాజరు అయ్యారు.

### సింహగిరికి సంక్రాంతి శోభ

మరమ్మత్తులు, పారిశుద్ధ్య పనుల జరుగుతున్న తీరును వీరు నిశితంగా పరిశీలించి తగు సూచనలు చేశారు. అలాగే మెట్ల మార్గంలో ఉన్న జలధారలు, అక్కడ శుభ్రతకు సంబంధించి సూచించారు. సంక్రాంతికి వచ్చే భక్తుల తాకిడికి తగ్గట్లుగా ఏర్పాట్లు చేయాలని ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు అధికారులను కోరారు. అదే విధంగా ఇటీవలే బోర్డు సభ్యులు ఆమోదించిన పలు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు.

### జీఓ నెంబర్ 1ను సమర్థించి రౌండ్ టేబుల్

అవసరం ఉందన్నారు. పార్టీలకు, వ్యక్తులకు ఈ చట్టాన్ని పరిమితం చేయడం జరగలేదన్నారు. ప్రజల మేలుకోరుకుని ఇటువంటి చట్టాలను తీసుకురావడం అభినందనీయమన్నారు.

ఐఏఎస్ఈ ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ మాట్లాడుతూ ఆంధ్రవిశ్వవిద్యాలయం మహిళా ఉద్యోగుల సంగం తరపున జిఓ నెంబర్ 1ని తాము స్వాగతిస్తున్నామన్నారు. ఇటీవల జరిగిన వరుస సంఘటనల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రక్షణ, బాధ్యత ఎవరు స్వీకరిస్తారో చెప్పాలన్నారు.

సోషల్ వర్క్ గౌరవ ఆచార్యులు పి.అర్జున్ జి.ఓ నెంబర్ 1ని అప్రజాస్వామికం అనడం సరికాదన్నారు. వరస సంఘటనలతో ప్రజలు భయభ్రాంతులయ్యారని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రజల ప్రాణాలను రక్షించాలనే ఉద్దేశంతో ఈ చట్టం తీసుకువచ్చారన్నారు. జి.ఓ నెంబర్ 1 లక్ష్యాన్ని అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలని చెప్పారు. న్యాయవాది పాకా సత్యనారాయణ మాట్లాడుతూ నిషేధం, ఆంక్షలకు వ్యత్యాసం ఉందనే విషయాన్ని గమనించకుండా ఇష్టంవచ్చినట్లు మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ చట్టంపై వాస్తవాలు తెలిపే విధంగా విస్తృత చర్చలు జరపాలన్నారు.

క్రీడా విభాగ ఆచార్యులు ఎన్.విజయమోహన్ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు ఎంతో ప్రధానమని, దీనికోసం తెచ్చిన చట్టాలపై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేయడం అర్ధరహితమన్నారు. అర్థశాస్త్ర విభాగాధిపతి ఆచార్య ఎస్.పుల్లారావు మాట్లాడుతూ కొంతమంది ఏకపక్షంగా ఈ జిఓను వ్యతిరేకిస్తూ మాట్లాడుతున్నారని ఇది సరికాదన్నారు. ప్రజల బధ్రత ప్రభుత్వానికి ఎంతో ప్రధానమనే వాస్తవాన్ని గుర్తించాలన్నారు. క్రీడా విభాగాధిపతి ఆచార్య ఏ.పల్లవి మాట్లాడుతూ మానవత్వంతో పనిచేయడం ఎలా తప్పవుతుందన్నారు. అన్ని పార్టీలకు జి.ఓ వర్తిస్తుందని, ఎక్కడా నిషేధం లేదని, నిబంధనలు మాత్రమే ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఆచార్య ఎన్.సత్యనారాయణ, ఏ.కె.ఎం పవార్, డాక్టర్ రాజమాణిక్యం, డాక్టర్ శ్రీనివాస్,న్యాయవాది చిన్నారావు, తదితరులు ప్రసంగించారు.

#### శంకర్ ఫౌండేషన్‌కు స్వామీజీ ప్రశంసలు

స్వామీజీలను తమ ఫౌండేషన్ అభివృద్ధికి వీలైనంత సహకారం అందించవలసిందిగా అభ్యర్థించారు. స్వామీజీల అనుగ్రహం లభిస్తే శంకర్ ఫౌండేషన్ మరెన్నో మైలురాళ్ళ అధిగమించి లక్షలాది మందికి సేవలు అందించగలుగుతుందని విన్నవించారు. అనంతరం స్వామీజీలు శంకర్ ఫౌండేషన్ ప్రాంగణంలో మొక్కలునాటి కంటి రోగులకు మందులు, కళ్లద్దాలు బహూకరించారు.

# విశాఖ సమాచారమ్

గురువారం 12-01-2023


## మాతృదేవోభవ

అమ్మలో సృష్టికారకత్వమైన బ్రహ్మతత్త్వమే కాదు, స్థితి కారకత్త్వమైన విష్ణుతత్త్వం కూడా ఉంటుంది.

రక్షకత్వం అమ్మ నర-నరానా జీర్ణించుకుని ఉంటుంది. ఇది చంటితనంలో పాలివ్వడం లోనే కాదు.

బిడ్డకు ఎన్నేళ్ళ వయసొచ్చినా పుట్టిన కొడుకు కృతఘ్నుడే అయినా వాడు నూరేళ్ళు బతకాలని అమ్మ కోరుకుంటుంది.

నోములు, వ్రతాలు, పూజలు, ప్రార్థనలు అన్నీ బిబి బిడ్డ క్షేమం కోరే చేస్తుంది.

ఆమెకు ఎంత వయసొచ్చినా బిబి ఇది అమ్మ లక్షణం అమ్మ స్థితికారకత్వం శరీరం విడిచిపెట్టిన తరువాత అంత్యేష్ఠి సంస్కారం మంత్రవైభవంతో చెప్తారు.

జీవుడు శరీరాన్ని వదలి వెళ్ళే దశల్లో చివరన వ్యానవాయువనేది జీవుడిని శరీరాన్ని పట్టుకుని ఉంటుంది. అలా పట్టుకుని ఉన్నప్పుడు కన్నబిడ్డలనే కాదు, జ్ఞాతులందరినీ అపేక్షిస్తుంది.

అందుకే జ్ఞాతులు 11 రోజులు మైలపడతారు.

వారి సంక్షేమంకోసం కొడుకు 11వ రోజున శ్మశానంలోనే ఆనంద హోమం చేస్తాడు.

ఆ సమయంలో కొడుకు వెళ్ళి శవరూపంలో ఉన్న అమ్మతో ఒకమాట చెప్తాడు.

పిచ్చితల్లీ ! శరీరం జర్జరీ భూతమయిపోయింది.

ఇంకా ఎన్నాళ్ళు పెట్టుకుంటావు మా మీద వ్యామోహం బిబి! అమ్మా ! మేం సంతోషంగా ఉన్నాం వదిలి పెట్టేయ్ శరీరాన్ని ! వెళ్ళిపో! పోయి మంచి శరీరాన్ని పొంది! రా మళ్ళీ లోకంలో పుణ్యకర్మలు చేసుకో వదిలిపెట్టెయ్ అని కొడుకు చెప్పిన మంత్రానికి వదిలేస్తుంది శరీరాన్ని అప్పటివరకు వదలదు.

శిథిలమయిపోయిన భవనం మీద తన యాజమాన్య హక్కు పెట్టుకున్నట్లు జీవుడు తండ్రికానీ, తల్లికానీ శరీరాన్ని పట్టుకుని ఉంటాడు. కొడుకు చెప్పిన మంత్రంతో వదిలేస్తాడు! అదీ వాళ్ళిద్దరి అనుబంధం.

అమ్మ కడుపులో నుంచి బయటికి రావడంతో నాభీబంధం (బొడ్డు) తెగిపోవచ్చు కానీ హృదయ సంబంధం మాత్రం తెగదు !! కొడుకు ధార్మికుడైతే ఆ .. హృదయసంబంధం ఉన్నందుకు ఎక్కడ ఉన్న పితృదేవతలనైనా ఉద్ధరించగలడు.

ఇక్కడ గయా శ్రాద్ధం పెట్టి ఎవరినైనా ఉద్ధరించగలడు ! అటువంటి కొడుకు పుట్టాలని తల్లిదండ్రులు కోరుకుంటారు.

కాబట్టి అమ్మ అంటే రక్షకత్వం. శిశువు జన్మించిన నాటినుండి నాలుగు లేదా ఆరు నెలల వరకూ శిశువు శరీరానికి కావలసిన సమస్తలి పోషక విలువలున్న పాలు పరమ పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తయరయ్యేది, ఒక్క అమ్మలోనే బిబి అని డాక్టర్లు చెబుతుంటారు.

నేను చెబుతున్నది కేవలం సనాతన ధర్మశాస్త్రాలలోది కాదు.

సనాతనం కేవలం మాతృదేవోభవ అన్నది పుస్తకాల్లో డాక్టర్లు రాసిన మాట మీతో మనవి చేసుకుంటున్నా.

అమ్మ అన్నం తిన్నందుకు అమ్మలో పాలు ఊరవు బిడ్డ చప్పరిస్తే వాడి ఆకలి తీరలేదన్న భావనచేత ఊరతాయట !

వాడి కడుపు నిండుతుంటే అమ్మకు ఆరోగ్యం కలుగుతుందని రాశారు. అంత గొప్ప స్వరూపం అమ్మలో నిక్షిప్తమై ఉంటుంది కాబట్టే అమ్మ విష్ణువు.

అమ్మను మించిన రక్షకుడు లోకంలో ఉండరు అందువల్ల మా అమ్మగారా నా వద్దే ఉంటున్నారండీ అనకు అది చాలా తప్పు మాట !

నా అదృష్టమండీ, నాకిన్నేళ్ళు వచ్చినా అమ్మ చేతి అన్నం తింటున్నాను. అని అనాలి అంతే తప్ప అమ్మకు నేను అన్నం పెడుతున్నాననడం కృతఘ్నత అవుతుంది.

సృష్టికారకుడైన బ్రహ్మ స్థితికారకుడైన విష్ణువులే కాదు లయ కారకుడైన రుద్రుడి అంశ కూడా అమ్మలో ఉంది ఆమెలో ఉన్నది శివశక్తి.

చాలా మంది రుద్రుడు అనగానే బిబిలి లిఆయన చంపేస్తాడనుకుంటారు. అలా అర్థం చేసుకోకూడదు.

అలా అయితే శివార్చనలు ఎందుకుంటాయి లోకంలో ? అలా ఉండదు.

లయ కారకుడైన రుద్రుడు లిమూడు రకాలైన ప్రళయాలు చేస్తాడు ఒకటి నిత్య ప్రళయం. రోజూ చేసేది నిత్య ప్రళయం, మనకు పరమేశ్వరుడు జ్ఞానేంద్రియాలను కర్మేంద్రియాలను ఇచ్చాడు.

వీటిని విచ్చలవిడిగా వాడేసారనుకోండి అవి అలసిపోతాయి వాటికి మళ్ళీ శక్తి కావాలి మనం పడుకున్నప్పుడు రుద్రుడు మనకు నిద్రాకాలిక సుఖాన్నిచ్చి మనం ఆ సుఖం అనుభవిస్తుండగా ఇంద్రియాలన్నింటికీ పటుత్వమిస్తాడు అంటే అవి కోల్పోయిన శక్తిని బిబి మళ్ళీ ఇస్తాడు. లిదీనిని నిత్య ప్రళయమంటారు.

రెండవది బిబి ఆత్యంతిక ప్రళయం అంటే అజ్ఞానాన్ని పోగొట్టి జ్ఞానమిస్తాడు.

మూడవది మహా ప్రళయం అంటే జీవుడు తనను పొందలేకపోతే యుగాంతంలో తానే బిబి జీవుడిని పొందేస్తాడు మైనపు ముద్ద నల్లపూసల మీద పడ్డట్లు తనని పొందలేకపోయిన జీవులను మహా ప్రళయంతో పరమాత్మ తానే పొందేస్తాడు ఇవి మూడూ చేస్తాడు లిబిబి అందుకే ఆయన శివుడయ్యాడు.

అమ్మలో బిబి శివాంశ ఉంటుంది ఎలా అంటే అమ్మ చేసే చాలా గొప్ప పని నిద్రపుచ్చడం అమ్మదగ్గర పిల్లలు పడుకున్నంత తేలిగ్గా మరెక్కడా పడుకోరు పిల్లలు ఎంత అల్లరి చేస్తున్నా అమ్మ ఒక్కసారెత్తుకుని ఇలా జోకొడితే చాలు. అమ్మ స్పర్శతగలగానే బిబి నిద్రలోకి జారుకుంటారు.

అమ్మ నోటిమాటవింటే చాలు నిద్రపోతారు అమ్మ నిద్రాకాలిక సుఖాన్నిస్తుంది అమ్మ ఒడిలో నిద్రపోవాలన్న కోరికకు కృష్ణ పరమాత్మ అంతటివాడు పరవశించి పోయాడు అమ్మంటే తెలియని పరమాత్మ అమ్మ ఒడిచేరేటప్పటికి నిద్రపోయాడు ఇక మనమెంతటి వాళ్ళం.

అమ్మ ఒడికి సమానమైనది లేదు " అది శివపర్యంకం, అమ్మ శివస్వరూపమై ఆరోగ్యాన్నిచ్చి కాపాడుతుంది, నిత్య ప్రళయం చేస్తుంది ఇది అమ్మలోని రుద్రాంశ.

## డైట్ కళాశాలలో ఘనంగా సంక్రాంతి వేడుకలు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పిండి వంటలు , కుండ పెయింటింగ్ , స్లో సైక్లింగ్ మరియు సంక్రాంతి ప్రొటోటైప్ పోటీలలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో చైర్మన్ దాడి రత్నాకర్ పాల్గొన్నవారి అందరికి బహుమతులు అందజేసి ప్రోత్సహించారు . ఈ వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చల్లా నరసింహం , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంట రావు , డీన్ అడ్మిన్ డాక్టర్ ఈశ్వర రావువివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## చేనేతశాఖలో ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జాతీయ చేనేత అభివృద్ధి పథకం కింద రాష్ట్రంలో అనకాపల్లి, నంద్యాల, తూర్పుగోదావరి పార్వతీపురం విజయనగరం జిల్లాలో గల 7 టెక్స్టైల్ డిజైనర్, 7 క్లస్టర్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ లుగా పని చేయుటకు ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు చేనేత జౌళి శాఖ కమిషనర్ ఎం.ఎం.నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట లో పై రెండు ఉద్యోగాలకు దరఖాస్తులు కోరుతున్నారు. దరఖాస్తుదారు హ్యాండ్లూమ్ టెక్నాలజీ నందు డిప్లమా కలిగి ఉండాలని రెండు సంవత్సరాల అనుభవం ఉండాలని చెప్పారు. కంప్యూటర్ నందు పరిజ్ఞానం పద్దులు మరియు ఖాతా పుస్తకాలు నిర్వహణ మొదలైన బాధ్యతలు నిర్వహించవలసి ఉంటుందన్నారు. టెక్స్ టైల్ డిజైన్ ఇన్స్టిట్యూట్ నుండి ఉతీర్ణులై ఉండాలని కనీసం చేనేత విభాగంలో రెండు సంవత్సరాలు టెక్స్టైల్స్ డిజైనర్ గా పనిచేసిన అనుభవం చేనేత రంగంలో డిజైన్లు ఉత్పత్తుల యొక్క ఉన్నతి మరియు అభివృద్ధిలో అనుభవం కలిగి ఉండాలన్నారు కంపెనీ లేదా ఏజెన్సీ డిజైనర్ని సిఫార్సు చేసినట్లయితే టెక్స్టైల్స్ డిజైనర్ ను సిఫార్సు చేస్తున్నట్లయితే అతని యొక్క బయోడేటా తో పాటు కంపెనీ లేదా ఏజెన్సీ వివరాలు సమర్పించవలసి ఉంటుందన్నారు. అర్హత అనుభవం వయస్సు నివాసం మొదలైన వాటి ఆధారంగా ఎంపిక చేస్తారన్నారు. దరఖాస్తుదారు ధృవపత్రాలు కాపీలతో పాటు బయోడేటాని సమర్పించాలన్నారు. క్లస్టర్ మార్గదర్శకాలు http//www.aphandtex. gov.in వెబ్ సైట్ లో ఉన్నాయని చెప్పారు. టెక్స్టైల్ డిజైనర్ క్లస్టర్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ ల నియామకం తాత్కాలిక ప్రాతిపదికన మూడు సంవత్సరాల వరకు నెలకు రూ.30,000 కంసాలిడేటెడ్ పారితోషికం ఉంటుందన్నారు టెక్స్టైల్ డిజైనర్, క్లస్టర్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ గా సేవలు అందించడానికి ఆసక్తి ఉన్న అర్హత గల అభ్యర్థులు ప్రకటన వచ్చిన 21 రోజుల లోపు కమిషనర్ చేనేత మరియు జౌళి శాఖ నాలుగవ అంతస్తు, ఐహెచ్సి కార్పొరేట్ బిల్డింగ్, ఆటోనగర్, మంగళగిరి గుంటూరు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ -పిన్ 522503 కి దరఖాస్తును సమర్పించాలని చెప్పారు.

## దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో అన్ని రంగాలలో ముందుండాలి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో అన్ని రంగాలలో ముందుండాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించే దివ్యాంగుల సీనియర్, జూనియర్, సబ్ - జూనియర్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ - 2023 పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో సమాజంలో అన్ని రంగాలలో రాణించాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దివ్యాంగులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని, దాదాపు 250 మంది 13 జిల్లాల నుండి ఈ పోటీల్లో పాల్గొంటున్నారని ఇటువంటి పోటీలు మన జిల్లాలో జరగడం అభినందనీయమన్నారు. దివ్యాంగులకు ఏ సహాయం చేసేందుకైనా నేను ముందుంటానని మేయర్ హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కోచ్ వైకుంఠరావు, సెక్రెటరీ వెంకటరెడ్డి, స్టేట్ సెక్రెటరీ రామస్వామి, వివిధ జిల్లాల నుండి వచ్చే క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## "జగనన్న తోడు" ఆరవ విడత రుణ సాయం విడుదల



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జగనన్న తోడు పథకం ద్వారా 2023 సంవత్సరానికి గాను రాష్ట్రవ్యాప్తంగా లబ్దిదారులకు వరుసగా ఆరవ విడత రుణ సాయం చేసే కార్యక్రమాన్ని బుధవారం ఉదయం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 3.95 లక్షల మందికి గాను రూ . 395 కోట్లు రుణ సాయం , గత ఆరు నెలలకు వడ్డీ రీయింబర్స్ మెంట్ రూ. 15.17 కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాలలో మీట నొక్కి జమ చేశారు. విశాఖపట్నం జిల్లాకు సంబంధించి 8,166 మంది లబ్ధిదారులకు జగనన్న తోడు పథకం కింద రూ. 8.17 కోట్లు రుణ సాయం లబ్ధి చేకూరింది. అదేవిధంగా జిల్లాలో రుణ సాయం సక్రమంగా చెల్లించిన లబ్ధిదారులకు వడ్డీ మాఫీ క్రింద మొత్తం 26,297 మందికి గాను రూ.67.55 లక్షలు జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ చిరు వ్యాపారాలు , సాంప్రదాయ వృత్తి దారులు , తోపుడు బండ్లపై, బుట్టల్లో సరుకులు అమ్మేవారు, ఫుట్ పాత్ లపై వ్యాపారాలు చేసేవారు , సైకిల్ , వాహనాలపై వస్తువులు అమ్మేవారు , కొండపల్లి, ఏటికొప్పాక కొయ్యబొమ్మల లాంటి సాంప్రదాయ హస్తకళలపై ఆధారపడే వారికి రూ.10వేల వరకు వడ్డీ లేని రుణం ఇస్తున్నామని పేర్కొన్నారు. కాగా జగనన్న తోడు లబ్ది విడుదల కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి ప్రారంభించగా, జిల్లా స్థాయిలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం విశాఖపట్నం జిల్లాలో 8,166 మంది లబ్దిదారులకు మంజూరైన ఋణం రూ.8,16,60,000 /- , సకాలంలో ఋణం చెల్లించిన 26,297 మందికి వడ్డీ రీయింబర్స్ మెంట్ రూ.67,55,649 /- మొత్తాన్ని మెగా చెక్కుల రూపంలో జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లిఖార్జున ప్రజా ప్రతినిధులతో కలిసి లబ్దిదారులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల మహిళలు కూరగాయలు స్టాల్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి , అనకాపల్లి ఎంపి బి . సత్యవతి ,ఎమ్మెల్సీ రవీంద్రబాబు , డిఆర్డీఏ పి.డి శోభారాణి , గ్రామ ,వార్డు సచివాలయాలు జిల్లా ఇంచార్జి అధికారి పూర్ణిమ దేవి ,బ్యాంక్ అధికారులు, ఇతర పలువురు మహిళా లబ్దిదారులు పాల్గొన్నారు.

## అనధికార నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలో అనధికార నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలో ఎటువంటి ప్లాను అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాలను తొలగిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్లాన్ తీసుకున్నవారు ప్లాన్ ప్రకారం భవనాలు నిర్మించాలని ప్లాన్ యొక్క పరిధి దాటి నిర్మాణాలు చేయవద్దని, భవన నిర్మాణదారులు పిక్క, సిమెంటు, ఇసుక, ఇటుక, ఇనుము వంటి సామాగ్రిని ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా రోడ్లపై వేయరాదని, అలాగే శిధిల లేదా పాత భవనాలను తొలగించిన వ్యర్థాలను రోడ్డు ప్రక్కన, ఖాళీ స్థలాలలోను వేస్తే ఆ వాహనాలను సీజ్ చేయడంతో పాటు భవన యజమాని నుండి అపరాధ రుసుం వసూలు చేస్తామన్నారు. ఫుట్ పాత్ లపై బడ్డీలు, టిఫిన్ బళ్ళ లాంటి దుకాణాలను ఏర్పాటు చేసి ప్రజలకు అసౌకర్యం కలిగించరాదని తెలిపారు. వ్యాపారస్తులు సెల్లార్లను వ్యాపారాలకు ఉపయోగించకుండా వాహనాల పార్కింగ్ చేసే విధంగా ఉంచాలని, సెల్లార్లను వ్యాపార సంస్థలుగా మార్చితే చర్యలు తీసుకుంటామని, రాజకీయ పార్టీలు, వివిధ ఫంక్షన్లు, పండుగలు సందర్భంగా జివిఎంసి పట్టణ ప్రణాళిక విభాగం అనుమతి లేకుండా రోడ్లను తవ్వి, హోర్డింగులు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

## జాతీయ యువజనోత్సవాలు ప్రత్యక్ష ప్రసారం

### సెట్విన్ సీఈవో పి.నాగేశ్వరరావు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** భారత ప్రభుత్వం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా 26వ జాతీయ యువజనోత్సవాలు జనవరి 12 నుంచి 16వ తేదీ వరకు కర్ణాటకలోని హుబ్లీ ధార్వాడ్ జంట నగరాల్లో నిర్వహిస్తున్న యువ దినోత్సవాలు 12వ తేదీ సాయంకాలం ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నట్లు సెట్విన్ సీఈవో పి.నాగేశ్వరరావు తెలిపారు. జనవరి 12న జాతీయ యువజనోత్సవం -2023 ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. జనవరి 12న సాయంత్రం 4:00 గంటల నుండి 5:15 గంటల వరకు పెద్ద సంఖ్యలో ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించడానికి వారి సంబంధిత జిల్లాల్లోని అన్ని యూత్ క్లబ్లు / యువజన సంఘాలు అన్ని విద్యా సంస్థల విద్యార్థులు భాగస్వామ్యం చేయడానికి భారత ప్రభుత్వం https://pmindiawebcast.in/ ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది. కావున అందరూ ఈ కార్యక్రమము వీక్షించవలసినదిగా ముఖ్యకార్యనిర్వహణాధికారి, సిట్విన్, విశాఖపట్టణం కోరుచున్నారు

## తెలంగాణ నూతన సీఎస్‌గా శాంతికుమారి



హైదరాబాద్: తెలంగాణ నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా శాంతికుమారి నియమితులయ్యారు. 1989 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఆమె.. ప్రస్తుతం అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. గతంలో వైద్య, ఆరోగ్యశాఖల్లో బాధ్యతలు నిర్వహించారు. కేసీఆర్ మంత్రిగా ఉన్న సమయంలో మెదక్ కలెక్టర్‌గా పనిచేశారు. సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం.. ఆమె ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ ఆమెకు అభినందనలు తెలియజేశారు.

ఎమ్మెస్సీ మెరైన్ బయాలజీ చదివిన శాంతి కుమారి అమెరికాలో ఎంబీఏ కూడా పూర్తి చేశారు. గత మూడు దశాబ్దాలుగా ఐఏఎస్‌గా పేదరిక నిర్మూలన, సమ్మిళిత అభివృద్ధి, విద్య, వైద్య ఆరోగ్య రంగాలు, స్కిల్ డెవలప్ మెంట్, అటవీశాఖల్లో వివిధ హోదాల్లో సేవలందించారు. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమాల్లో రెండేళ్లపాటు పనిచేశారు. గతంలో నాలుగేళ్లపాటు సీఎం కార్యాలయంలో ప్రిన్సిపల్ సెక్రటరీగా, టీఎస్ ఐపాస్‌లో ఇండస్ట్రీ ఛేజింగ్ సెల్ స్పెషల్ సెక్రటరీగా కూడా సేవలందించారు.

సోమేశ్‌కుమార్‌ను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు నిన్న సమర్థించిన విషయం తెలిసిందే. హైకోర్టు తీర్పు వెలువడిన కొన్ని గంటల వ్యవధిలోనే.. సోమేశ్‌కుమార్ తెలంగాణ నుంచి రిలీవ్ కావాలంటూ కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ (డీవోపీటీ) లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేసింది. దీంతో కొత్త సీఎస్ నియామకం అనివార్యం కాగా.. రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేసి శాంతికుమారి పేరును ఖరారు చేసింది. సీఎస్‌గా శాంతికుమారి 2025 వరకు పదవీలో కొనసాగనున్నారు.

## రేషన్ పంపిణీదారులకు ఫుడ్ కమిటీ సభ్యుల సూచనలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో చౌక ధరల దుకాణాలు మరియు రేషన్ సరుకుల పంపిణి వాహనాల ద్వారా అందించే రేషన్ సరుకుల పంపిణిలో ఆలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఫుడ్ కమీషన్ మెంబరు బి.కాంతారావు అన్నారు. బుధవారం ఉదయం పలు అంగన్ వాడి సెంటర్లు, జిల్లా పరిషత్ హై స్కూల్స్ తో పాటు పలు చౌక ధరల దుకాణాలను తనిఖీ చేశారు. ముందుగా మద్రిపాలెం వద్ద గల ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గోడౌన్స్ లో నిల్వ ఉంచిన ఫోర్టిఫైడ్ రైస్ మరియు పంచదార బ్యాగ్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడూతూ పండగ సమయం కావున, ప్రజలు ఇబ్బంది పడకుండా సమయానికి రేషన్ డీలర్లు సరుకును సక్రామంగా అందచేసేలా చర్యలు తీసుకోవాలని డిఎం సివిల్ సప్లైస్ కు సూచించారు.

అనంతరం ములగడ హౌసింగ్ కాలనీ అంగన్వాడి సెంటర్ ను తనికి చేశారు. గర్భిణీలు, బాలింతల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి అటెండన్స్ రిజిస్టర్ తనిఖీ చేశారు, పిల్లలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

గాజువాక, జిల్లా పరిషత్ ప్రాధమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం, ఫోర్టిఫైడ్ రైస్, ఎగ్స్, చెక్కిస్ ను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని లేకుంటే తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఫోర్టిఫైడ్ రైస్ మంచి పోషక విలువలతో ఉన్న బియ్యమని, గర్భిణీలు బాలింతలు పిల్లలకి ఆరోగ్యానికి చాలా మంచిదనే విషయన్ని పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.

తదుపరి మాల్కాపురం, జేయంద్రనగర్ చౌక ధరల దుకాణం %అశి%- 0388576, 60 వార్డ్, కొత్త నక్కవాని పాలెం చౌక ధరల దుకాణం %అశి%0388571, లను తనిఖీ చేశారు. స్టాక్ వివరాలు డీలర్ సరిగ్గా ఇవ్వలేనందుకు ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎం సివిల్ సప్లై, డీఎస్ఓకు తగు చర్యలు తీసుకోవాలనిసూచించారు.

ఈ కార్యాక్రమంలో డీఎస్ఓ సూర్య ప్రకాష్ రావు, డీఇఓ చంద్ర కళా, డీఎం సివిల్ సప్లైస్ రాజేశ్వరి, ఎఎస్ఓ, ఆర్ఐఈలు తదితర అధికారులు పాల్గోన్నారు.

# జిల్లాలో 22020 మందికి 11.39 కోట్ల రూపాయలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో జిల్లాలో 11154 మందికి 11.15 కోట్ల రూపాయలు జగనన్న తోడు నిధులు, 10866 మందికి 24.07 లక్షల రూపాయులు వడ్డీ తిరిగి చెల్లింపు నిధుల చెక్కులను లబ్దిదారులకు జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అందించారు. బుధవారం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంనుండి నిర్వహించిన కార్యక్రమానికి జిల్లాకలెక్టరు నిశాంత్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, లబ్దిదారులు ఐ.టి.డి.ఎ. గిరిమిత్ర సమావేశ మందిరంనుండి వర్చువల్ గా హాజరైనారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు లబ్దిదారులతో మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న వడ్డీలేని రుణాన్ని తీసుకొని స్వయం ఉపాధి పొందాలని, ఇప్పటికే వ్యాపారం గల వారు వారి వ్యాపారాన్ని ఈ నిధులతో వృద్ధిచేసుకోవాలని, సకాలంలో రుణ వాయిదాలు చెల్లిస్తే మరింత ఎక్కువరుణం పొందవచ్చునని, చెల్లించిన వడ్డీ తిరిగి పొందవచ్చునని తెలిపారు. చిరు వ్యాపారాల చేస్తున్న మహిళలు ఏర్పాటుచేసిన స్టాల్ తిలకించి, వారు చేస్తున్న వ్యాపారాల గురించి అడిగి తెలుసుకున్నారు. జగనన్న తోడు అయిదవ విడతగా జిల్లాలో 11154 మందికి 1115.40 లక్షల రూపాయలు అందించగా అందులో 7038 మందికి కొత్తగా రుణం మంజూరు చేయడం జరిగిందని, 4116 మంది గతంలో తీసుకున్నరుణం చెల్లించగా మరల రుణం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఆరవ విడత వడ్డీ తిరిగి చెల్లింపు పథకంలో భాగంగా 10886 మందికి 24.07 లక్షలరూపాయలు చెల్లిండం జరిగిందని తెలిపారు. పార్వతీపురం నియోజకవర్గంలో 3065 మందికి 306.50 లక్షలరూపాయలు చెల్లించగా అందులో 2228 మందికి కొత్తగా రుణం మంజూరు చేసారు. సాలూరు నియోజకవర్గం లో కొత్తగా ధరఖాస్తు చేసుకున్న 1639 మందితో కలిపి 2639 మందికి 263.90 లక్షల రూపాయలు, పాలకొండ నియోజక వర్గంలో కొత్తగా ధరఖాస్తుచేసుకొన్న 2258 మందితో కలిపి 2655 మందికి 265.50 లక్షల రూపాయలు, కురుపాం నియోజకవర్గంలో 903 కొత్త ధరఖాస్తుదారులతో కలిపి 2795 మందికి 279.50 లక్షల రూపాయలు మంజూరు చేసారు. పార్వతీపురం పట్టణం గాంధీనగర్ వీదికి చెందిన హంస లక్ష్మి జగనన్న తోడు పథకం ద్వారా పది వేలరూపాయలురుణం తీసుకొని బట్టల వ్యాపారం చేస్తున్నానని, రుణం తీర్చి వేసానని తెలిపారు. వడ్డీ తిరిగి పొందినట్లు తెలిపారు, కొత్తగారుణం పొందుటకు ధరఖాస్తు చేసుకొన్నానని, కొత్తరుణంతో వ్యాపారం అభివృద్ది చేసుకొంటానని ఆనందం వ్యక్తంచేసారు. పార్వతీపురం పట్టణం నెయ్యల వీధికి చెందిన గెంబలి హారిక గతంలో వడ్డీ వ్యాపారుల నుండి అప్పు తీసుకొని చిరుతిండి పదార్దాల వ్యాపారం చేసుకొనెడివారమని, వడ్డీ కట్టుట వలన వ్యాపారంలో వచ్చిన డబ్బులలో ఎక్కువగా వడ్డీకి జమ చేసేవారమని, జగనన్న తోడు పథకం ద్వారా పది వేలరూపాయలు రుణం తీసుకున్న తరువాత ప్రైవేటు వ్యాపారుల బెడద లేదని వారికి చెల్లించే వడ్డీ డబ్బులు మిగిలి వ్యాపారాన్ని వృద్ధి చేసుకుంటున్నామని, మొదటి విడతరుణం చెల్లించి మరల రుణం, వడ్డీ డబ్బులు పొందినట్లు తెలిపారు. పార్వతీపురం పట్టణం బెలగాం వీధికి చెందిన సాలూరు గౌరి జగనన్న తోడు పథకం ద్వారా అప్పు తీసుకొని బట్టల వ్యాపారం మొదలు పెట్టానని, రుణం మొత్తం తీర్చి వేసానని, అప్పు సకాలంలో తీర్చి వేయడంతో బ్యాంకు వారు వ్యాపారం వృద్ధి చేసుకొనుటకు యాబది వేలరుణం మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ., మెప్మా సిబ్బంది, లబ్దిదారులు పాల్గొన్నారు.

# చిక్కుల్లో రాజా సింగ్



భారతీయ జనతా పార్టీ తెలంగాణకు చెందిన గోషా మహల్ శాసన సభ్యుడు టీ రాజా సింగ్‌కు చిక్కులు వీడట్లేదు. ఆయన ఎన్నిక వ్యవహారాన్ని భారత్ రాష్ట్ర సమితి నాయకులు అంత తేలిగ్గా విడిచిపెట్టేలా కనిపించట్లేదు. ఈ విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేశారు. దేశ అత్యున్నత న్యాయస్థానంలో అప్పీల్‌కు వెళ్లారు. ఈ మేరకు సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు.

2018 నాటి అసెంబ్లీ ఎన్నికల్లో టీ రాజా సింగ్- గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గోషా మహల్ నియోజకవర్గం నుంచి విజయం సాధించిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే ప్రేమ్ సింగ్ రాథోడ్ ను ఓడించారాయన. 2014లోనూ ఇదే స్థానం నుంచి అసెంబ్లీకి ఎన్నికయ్యారు.

ఈ దఫా మాత్రం వివాదాలను కొని తెచ్చుకున్నారు. మహ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కారణంగా అరెస్ట్ అయ్యారు. ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ కింద కేసులను ఎదుర్కొంటోన్నారు. ప్రవక్తపై చేసిన వ్యాఖ్యలకు వివరణ సైతం ఇచ్చుకోవాల్సి వచ్చిందాయనకు. అటు బీజేపీ అగ్ర నాయకత్వం ఆయనను సస్పెండ్ కూడా చేసింది.

అదే సమయంలో బీఆర్ఎస్ నాయకులు ఆయన ఎన్నికకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. ఆయన ఎన్నిక సక్రమమైనదేనంటూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు ప్రేమ్‌సింగ్ రాథోడ్ సుప్రంకోర్టును ఆశ్రయించారు. ఇదివరకు రాజా సింగ్ ఎన్నికపై హైకోర్టులో కూడా పిటీషన్ వేసింది ఆయనే. అసెంబ్లీ ఎన్నికల సమయంలో అక్రమాలకు పాల్పడ్డారని, విద్వేషాలను రెచ్చగొట్టేలా ప్రసంగాలు చేశారని, నియోజకవర్గం పరిధిలోని ఓటర్లను భయభ్రాంతులకు గురి చేశారనేది ప్రేమ్‌సింగ్ రాథోడ్ ఆరోపణ. దీనిపై విచారించిన హైకోర్టు రాజా సింగ్‌కు అనుకూలంగా తీర్పును ఇచ్చింది. ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# ఇరవై ఆరో జాతీయ యువజనోత్సవాన్ని జనవరి 12వ తేదీ ప్రారంభించనున్న ప్రధాన మంత్రి



**విజయవాడ, (పీఐబీ):** ఇరవై ఆరో జాతీయ యువజనోత్సవాన్ని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ కర్నాటక లోని హుబ్బళ్ళి లో 2023 జనవరి 12వ తేదీ నాడు సాయంత్రం 4 గంటల వేళ లో ప్రారంభించనున్నారు. స్వామి వివేకనందుల వారి ఆదర్శాల ను, బోధనల ను మరియు వారి తోడ్పాటుల ను గౌరవించుకోవడం కోసం ఆయన జయంతి నాడు పాటించే 'జాతీయ యువజన దినం' రోజు నన్నే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైంది.

ప్రతిభావంతులైన మన యువత కు జాతీయ స్థాయి లో అవగాహన ను ఏర్పరచడం తో పాటు గా దేశ నిర్మాణం దిశ గా పాటుపడేటట్టు వారిని ఉత్సాహవంతుల ను చేయడం కోసం ప్రతి ఏటా ఈ యువజనోత్సవాన్ని నిర్వహించడం జరుగుతున్నది. దేశం లోని అన్ని ప్రాంతాల విభిన్న సంస్కృతుల ను ఒకే వేదిక మీద కు ఈ కార్యక్రమం తీసుకు రావడమే కాకుండా ఈ ఉత్సవం లో పాలుపంచుకొనే వారి ని 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' భావన తో పెనవేస్తుంది. ఈ సంవత్సరం లో, ఈ ఉత్సవాన్ని జనవరి 12వ తేదీ మొదలుకొని 16వ తేదీ వరకు కర్నాటక లోని హుబ్బళ్ళి-ధారవాడ లలో నిర్వహించనున్నారు. 'వికసిత్ యువా, వికసిత్ భారత్' అనేది ఈ ఉత్సవానికి ఇతివృత్తం గా ఉండబోతోంది.

ఈ ఉత్సవం లో భాగం గా యువజన శిఖర సమ్మేళనం కొలువుదీరుతుంది. ఈ సమిట్ జి20, ఇంకా వై20 ల ద్వారా స్ఫూర్తి ని పొందే అయిదు ఇతివృత్తాల పై సర్వసభ్య చర్చల కు సాక్షి గా నిలుస్తుంది. చర్చాంశాల లో పని యొక్క భవిష్యత్తు, పరిశ్రమ, నూతన ఆవిష్కరణ లు మరియు 21వ శతాబ్ది లో నైపుణ్యాలుబీ జలవాయు పరివర్తన, ఇంకా వైపరీత్యాల తాలూకు నష్ట భయాన్ని తగ్గించడంబీ శాంతి ని స్థాపించడం మరియు సర్దుబాటు చేయడంబీ ప్రజాస్వామ్యం లోను, పాలన లోను యువత ప్రధాన పాత్ర ను పోషించే ఉమ్మడి భవిష్యత్తుబీ ఆరోగ్యం మరియు శ్రేయస్సు వంటివి ఉంటాయి. అరవై మంది కి పైగా నిపుణులు ఈ శిఖర సమ్మేళనం లో పాలుపంచుకొంటారు. ఈ ఉత్సవాల లో స్పర్థాత్మక కార్యక్రమాల తో పాటు పోటీ కి తావు ఉండని అటువంటి కార్యక్రమాల ను అనేకం గా నిర్వహించడం జరుగుతుంది. స్పర్థాత్మక కార్యక్రమాల లో జానపద నృత్యాలు మరియు లోకగీతాలు ఉంటాయి. స్థానిక సంప్రదాయాల కు ఉత్తేజాన్ని అందించేందుకు ఈ విధమైనటువంటి కార్యక్రమాల ను ఏర్పాటు చేయడం జరుగుతున్నది. ఇక నాన్-కాంపిటీటివ్ ఈవెంట్స్ లో భాగం గా 'యోగథన్' ఉంటుంది. యోగ చేసేందుకు 10 లక్షల మంది ని సమీకరించాలి అనేది దీని ధ్యేయం గా ఉంది. దేశవాళీ క్రీడల ను మరియు రణవిద్యల ను ఎనిమిదింటి ని జాతీయ స్థాయి ప్రదర్శనకారులు ఈ సందర్భం లో ఆవిష్కరించనున్నారు. ఇతర ఆకర్షణల లో మిగతా అంశాల తో పాటు ఆహార ఉత్సవం, యువ చిత్రకారుల శిబిరం, సాహసిక క్రీడా కార్యకలాపాలు, మీ సైన్యాన్ని, నౌకా దళాన్ని మరియు వాయు సేన ను గురించి తెలుసుకోండి అనే సందేశం తో ఏర్పాటు చేసే ప్రత్యేక శిబిరాలు వంటివి ఉంటాయి.

# జగనన్న తోడు 6వ విడత నిధులు విడుదల



**విజయనగరం:** చిరు వ్యాపారాలు చేసుకునే వారికీ, సాంప్రదాయ హస్తకళల కళాకారులకు ప్రభుత్వం అందిస్తున్న జగనన్న తోడు 6 వ విడత నిధులు లబ్ది దారుల ఖాతాలలో రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి బుధవారం వర్చువల్ గా నిర్వహించిన కార్యక్రమం ద్వారా జమ చేసారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎలాంటి బ్యాంకు గ్యారంటీ లు లేకుండా సులభతరంగా రుణాలు మంజూరు చేస్తున్నామని, , క్రమం తపకుండా తిరిగి చెల్లించి ప్రతి సంవత్సరం వెయ్యి రూపాయలను అదనంగా పొందాలని లబ్ది దారులను ఉద్దేశించి చెప్పారు. ఈ కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసారం కాగా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ సూర్య కుమారి, శాసన మండలి సభ్యులు డా. సురేష్ బాబు, డి.ఆర్.డి.ఎ పి.డి కళ్యాణ చక్రవర్తి, మెప్మ పి.డి సుధాకర రావు, లబ్ది దారులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం మెగా చెక్కును లబ్ది దారులకు అందజేసారు.

అనంతరం జిల్లా కలెక్టర్ సూర్య కుమారి పాత్రికేయులతో మాట్లాడుతూ జిల్లాలో జగనన్న తోడు 6 వ విడత వడ్డీ రాయితీ క్రింద 29, 279 మంది లబ్ది దారులకు 61.12 లక్షలు రూపాయల లబ్ది చేకూరిందని తెలిపారు. అదే విధంగా ఋణం మంజూరు ద్వారా 7,591 మంది లబ్ది దారులకు 7.59 కోట్ల రూపాయల లబ్ది చేకూరిందని తెలిపారు. ఇప్పటి వరకు 6 విడతలలో 83,758 మంది చిరు వ్యాపారులకు సాంప్రదాయ వృతి దారులకు 10 వేల రూపాయలు చొప్పున 83.75 కోట్ల రూపాయలను వడ్డీ లేని రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా రుణ సహాయం క్రింద 1,20,607 మంది చిరు వ్యాపారుల బ్యాంకు ఖాతాల్లో 276.18 లక్షలు వడ్డీ జమ చేయడం జరిగిందన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చెసుకొని ఆర్థికంగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు. చిరు వ్యాపారాలతో స్వయం ఉపాధి సాధించడమే కాకుండా మరి కొంత మందికి ఉపాధిని కల్పించడం జరుగుతుందన్నారు. రుణాలు పొందిన వారు జిల్లాలో 90 శాతం వరకు తిరిగి చేలిస్తున్నారని, ఇది శత శాతం కావాలని అన్నారు. క్రమం తప్పకుండ రీ పే చేసే వారికీ సిబిల్ స్కోర్ పెరగడం వలన ఇతర రుణాలు కూడా బ్యాంకుల నుండి పొందగలుగుతారని తెలిపారు.

# ధాన్యం కొనుగోలులో మరింత పురోగతి సాధించాలి



విజయనగరం, జనవరి 10 : జిల్లాలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియలో మరింత పురోగతి సాధించాలని, ఆ దిశగా సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో వ్యవహరించి తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ ఆదేశించారు. ఇప్పటి వరకు 2.42 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరగటం హర్షణీయమని పేర్కొన్నారు. అయితే అక్కడక్కడా చిన్నచిన్న సమస్యలు తలెత్తుతున్నాయని.. వాటిని పరిష్కరించి మరింత పురోగతి సాధించాలని నిర్దేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ, ఇతర అంశాలపై బుధవారం తన ఛాంబర్లో వివిధ విభాగాల అధికారులతో ఆయన సమీక్షించారు.

కొనుగోలు ప్రక్రియ పూర్తయిన తర్వాత సమీపంలో ఉన్న మిల్లులకు ధాన్యం చేరుకొనేలా తగిన చర్యలు తీసుకోవాలని, సరిపడా వాహనాలను అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఎక్కడా అవతవకలు జరగకుండా కింది స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పూర్తి పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. మిల్లులకు చేరిన వాహనాల తాలూక ట్రక్ షీట్ల జాబితాలను పరిశీలించుకోవాలని, వారి నుంచి రసీదు తీసుకోవాలని ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు ధాన్యం సేకరించేలా మండల, గ్రామ స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాలని జిల్లా స్థాయి అధికారులకు సూచించారు. తక్కువ సేకరణ జరిగిన చోట్ల ప్రత్యేక దృష్టి సారించి ప్రక్రియను వేగవంతం చేయాలని చెప్పారు. ధాన్యం, రవాణా భత్యానికి సంబంధించిన బిల్లులను ఎప్పటికప్పుడు చెల్లించాలని పేర్కొన్నారు. అలాగే కాల్ సెంటర్ ద్వారా మరిన్ని మెరుగైన సేవలందించాలని జేసీ సూచించారు. అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ ఆర్.బి.కె.లను, మిల్లులను తనిఖీ చేయాలని చెప్పారు.

సమావేశంలో సివిల్ సప్లై డీఎం మీనాకుమారి, డీఎస్వో సుదర్శన్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి త్రినాథ స్వామి, హార్టికల్చర్ డీడీ జమదగ్ని, రవాణా శాఖ ఉప కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.



## ట్రస్ట్ హాస్పిటల్ క్యాలెండర్ ఆవిష్కరించిన రూరల్ ఎమ్మెల్యే కూరసాల



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** అత్యాధునిక వైద్య పరికరాలతో వైద్యం అందిస్తున్న ట్రస్ట్ హాస్పిటల్ డాక్టర్ల బృందాన్నీ కాకినాడ రూరల్ MLA మరియు వైఎస్సార్ సిపి పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు కురసాల కన్నబాబు అభినందించారు..ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో ట్రస్ట్ హాస్పిటల్ క్యాలెండర్ ని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ హాస్పిటల్ MD Dr. కళ్యాణ్ చక్రవర్తి, డైరెక్టర్ డాక్టర్ యస్.సి.హెచ్.రామకృష్ణ,డైరెక్టర్ డాక్టర్ సాన ప్రవీణ్ మరియు AO నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అర్హతే కొలమానంగా పథకాలు అందించాలి



**పార్వతీపురం/సీతానగరం, (విశాఖ సమాచారమ్):** ప్రతి ఒక్కరికీ అర్హత కొలమానంగా ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అందాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. సీతానగరం మండలం లక్ష్మీపురం, బూర్జ గ్రామ సచివాలయాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. గ్రామ సచివాలయం సిబ్బంది బయోమెట్రిక్ హాజరును పరిశీలించారు. సిబ్బంది సమయపాలనను పాటించాలని సూచించారు. గ్రామ సచివాలయ పరిధిలోని పేదలకు మంజూరైన ఇళ్ల నిర్మాణాలను అడిగితెలుసుకున్నారు. ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి వివరాలపై ఆరా తీశారు. సంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయం గోడపై జగనన్న తోడు, అమ్మ ఒడి, జగనన్న కానుక తదితర పథకాల లబ్ధిదారుల జాబితా లేకపోవడంతో తప్పనిసరిగా లబ్ధిదారుల వివరాలు సచివాలయంలో ప్రదర్శించాలని ఆయన ఆదేశించారు. ధాన్యం కొనుగోలు, ఇ క్రాప్ నమోదు, తదితర అంశాలను పరిశీలించారు. గ్రామాల్లోని పౌష్టికాహార లోపం, బరువు తక్కువ ఉన్న చిన్నారుల వివరాలను అంగన్వాడితో పాటు, సచివాలయంలో కూడా జాబితాను పొందుపరచాలని అన్నారు. ప్రతి ఒక్కరికి పారిదర్శకంగా సంక్షేమ పథకాలు అందించి ప్రజల మన్ననలు పొందాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప తహశీల్దార్ షేక్ ఇబ్రహం, లక్ష్మీపురం, బూర్జ గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శులు పరవాడ వెంకట నాయుడు, టి. శ్రీనివాసరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ శంకర్రావు, తదితరులు, పాల్గొన్నారు.

## అర్హులందరికీ బ్యాంకు ఖాతాలు ఉండాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో అర్హులందరికీ బ్యాంకు ఖాతాలు ఉండాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. అభ్యుదయ (ఎస్పిరేషనల్) జిల్లాల్లో అభివృద్ధి, ఆర్థిక కార్యకలాపాలుపై సంబంధిత శాఖల అధికారులు, బ్యాంక్ అధికారులతో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లీడ్ బ్యాంకు అధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన అందరూ బ్యాంకు ఖాతాలు కలిగి ఉండడం వలన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలకు అర్హత లభిస్తుందని పేర్కొన్నారు. దీనిపై బ్యాంకుల వారీగా ఉన్న ఖాతాల వివరాలు రూపొందించి, షెడ్యూల్ ని వేయాలని అయన సూచించారు. మూడు నెలల కాలంలో అర్హులం దరికీ బ్యాంకు ఖాతాలు ఉండే లక్ష్యం సాధించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.లీడ్ బ్యాంకు మేనేజర్ జేఎల్ఎన్ మూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎస్పిరేషనల్ జిల్లాలలో పార్వతిపురం మన్యం జిల్లాను చేర్చడం జరిగిందని అన్నారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన తదితర పథకాల్లో తక్కువ ప్రీమియంతో ఎక్కువ మొత్తం లాభం వస్తుందని అన్నారు. దీంట్లో నామమాత్రపు నిలువలు ఉంటే సరిపోతుందని, దీనిపై అందరికీ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకానికి 18 నుండి 50 సంవత్సరాల వయస్సు, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకానికి 18 నుండి 70 సంవత్సరాలు వయస్సు ఉన్నవాళ్లు అర్హులని ఆయన తెలిపారు. ఆర్థిక సంబంధిత అవగాహన కార్యక్రమాలను వివిధ ప్రాంతాల్లో చేపట్టుటకు తగిన అనుమతి అవసరమని చెప్పారు. బ్యాంక్ ఖాతాల ప్రారంభంలో విద్యార్థులు, ఉపాధి హామీ స్వయం సహాయ సంఘాల వారి పట్ల ఎక్కువ దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కే.రామచంద్రరావు, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎస్ డి వి రమణ, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 39.10 క్వింటాళ్ళ రేషన్ బియ్యం ఉన్న వాహనాన్ని సీజ్ చేసిన సివిల్ సప్లయ్స్ అధికారులు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ జిల్లాలోని పిఠాపురం మండలంలోని నెంబర్ 216 జాతీయ రహదారిలో గల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కళ్యాణమండపం, పిఠాపురం వద్ద అశోక్ లేలాండ్ దోస్త్ వాహనం నెం. AP39 UC 2589 లో పి.డి.ఎస్(రేషన్ బియ్యం)తో వెళ్ళుతుంది అన్న సమాచారముతో విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ మరియు సివిల్ సప్లయ్స్ అధికారులతో సదరు వాహనంను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా, సదరు వాహనం నందు వివిధ రంగుల ప్లాస్టిక్ బస్తాలలో సుమారు 39.10 క్వింటాళ్ళ పి.డి.ఎస్ బియ్యంను గుర్తించటమైనది, సదరు పి.డి.ఎస్ బియ్యంను ఎటువంటి బిల్లులు లేకుండా కాకినాడ జిల్లా శంఖవరం మండలం కత్తిపూడి గ్రామం నుండి కాకినాడ జిల్లాలోని పిఠాపురం ప్రాంతమునకు అశోక్ లేలాండ్ దోస్త్ వాహనం డ్రైవరు అయ్యిన శ్రీ బొజ్జ వీర లక్ష్మణ మూర్తి అను వారు తరలించుచున్నారు. సదరు అశోక్ లేలాండ్ దోస్త్ వాహనం డ్రైవరు అయ్యిన శ్రీ బొజ్జ వీర లక్ష్మణ మూర్తి, బి.ప్రతిపాడు, పిఠాపురం మండలం వారు కత్తిపూడి గ్రామ పరిసర ప్రాంతముల రేషన్ కార్డుదారుల నుండి కిల్లో ఒక్కింటికి రూ 15/- లకు కొనుగోలు చేసి, సదరు పి.డి.ఎస్ బియ్యంను కిల్లో ఒక్కింటికి రూ 16/- ల చప్పున పిఠాపురం పరిసర ప్రాంతములలో గల కోళ్ళ పారంలకు అమ్ముచున్నారు. సదరు వాహనమునులో రేషన్ బియ్యంను అక్రమముగా తరలించుట కారణముగా సుమారు రూ 5,98,580/- లు విలువ గల 39.10 క్వింటాళ్ళ రేషన్ బియ్యం మరియు పైన తెలిపిన వాహనమును సివిల్ సప్లయ్స్ అధికారులు సీజ్ చేసి 6-ఏ క్రింద కేసు నమోదు చేసి అశోక్ లేలాండ్ దోస్త్ వాహనం డ్రైవరు మరియు పి.డి.ఎస్(రేషన్ బియ్యం) ఓనర్ అయ్యిన శ్రీ బొజ్జ వీర లక్ష్మణ మూర్తి, బి.ప్రతిపాడు, పిఠాపురం మండలం వారిపై క్రిమినల్ కేసు నమోదు కొరకు పిఠాపురం పోలీసు స్టేషన్ కు సిఫారసు చేయటమైనది.

ఈ తనిఖిలలో కార్యాలయ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసరెడ్డి, జియాలజిస్ట్ లక్ష్మినారాయణ, హెడ్ కానిస్టేబుల్ జీవానందం, కానిస్టేబుల్ లోవకుమార్ మరియు రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు పాల్గొన్నారు.

## అఖిల భారత మహాసభలు జయప్రదం కావాలని అరుణ పతాకావిష్కరణలు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) 17 వ అఖిల భారత మహాసభలు జనవరి 18 నుండి 22 వరకు బెంగుళూరు లో జరుగుతున్న నేపథ్యంలో సిఐటియు ఆలిండియా కమిటీ పిలుపు మేరకు మంగళవారం నగరంలో వివిధ ప్రాంతాల్లో అరుణ పతాకావిష్కరణలు జరిగాయి.

సిఐటియు కార్యాలయం వద్ద జిల్లా కార్యదర్శి చంద్రమళ్ళ పద్మ, జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శారద, క్లాప్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎం. శివ శంకర్, పోర్ట్ ఏరియా లో సూర్యారావు తదితరులు పతాకావిష్కరణలు చేసారు.

సిఐటియు కార్యాలయం వద్ద నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ మాట్లాడుతూ 1970 లో ఏర్పడిన సిఐటియు దేశంలో కార్మిక వర్గాన్ని ఐక్యం చేయడంలో, పాలకుల కార్మిక వ్యతిరేక విధానాలను ఎదిరించడం లో కీలక పాత్ర పోషించిందన్నారు. కరోనా సమయంలో కేంద్ర బిజెపి పాలకులు కార్మికులు, సామాన్యులపై విపరీతంగా భారాలు మోపారని, కార్పోరేట్ లకు దేశ సంపదను దోచి పెడుతున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో కార్మికులు మరింత సంఘటితంగా ఉద్యమించాలన్నారు. రాబోయే రోజుల్లో కార్యాచరణ బెంగళూరు మహాసభల్లో రూపొందించడం జరుగుతుందన్నారు. చంద్రమళ్ళ పద్మ, సి. వెంకట్రావు, మలక వెంకట రమణ లు మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, విశాఖ ఉక్కు సహా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, ఏరంగంలో పనిచేసే కార్మికులకైనా కనీస వేతనం రూ. 26,000/- అమలు చేయాలని, భారత రాజ్యాంగ ప్రజాస్వామ్య హక్కులు కాపాడాలని డిమాండ్ చేశారు. ప్రజలంతా మతసామరస్యం కోసం నిలబడాలని సిఐటియు పిలుపు ఇస్తోందన్నారు. మేడిశెట్టి వెంకట రమణ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధం సంఘాల నాయకులు రామ్ చరణ్, స్వామి, వర్మ, నాగలక్ష్మి, వేణు, శంకర్, వీరబాబు గంగాధర్, శ్రీనివాస్, శేషు, రమేష్, పుష్ప, వాసు, ఏసు తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది నాటికి నిర్దేశిత ఇళ్ల లక్ష్యాలను పూర్తిచేయాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఉగాధి నాటికి నిర్దేశిత ఇళ్ల లక్ష్యాలను పూర్తిచేయాలని, లే అవుట్ లలో నిర్మాణాలు పూర్తిచేస్తుకున్న ఇళ్లకు కరెంటు, మంచినీరు సదుపాయాలను కల్పించాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అధాకారులను ఆదేశించారు. హౌసింగు, గ్రామీణనీటిసరఫరా, నరేగాపనులు, పంచాయతీ, రెవిన్యూ శాఖల ద్వారా అమలవుచున్న ప్రభుత్వ పథకాల లక్ష్యాలఛేదనపై మండల అధికారులతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఉగాధినాటికి నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా జిల్లాకు కొత్తగా ఇళ్లు మంజూరయ్యాయని, వాటికి రిజిస్ట్రేషన్లు పూర్తిచేయాలన్నారు. నిధులు అందుబాటులో ఉన్నాయని కావున పూర్తిచేసిన పనులకు సంబంధించిన బిల్లులను చెల్లింపుల కొరకు పంపించాలని తెలిపారు. గత రెండు నెలలుగా సోమవారం నాడు స్టేజ్ అప్గ్రేడేషన్ సున్నా శాతం నమోదు కావడం పై ఇంజనీరింగు అసిస్టెంట్లనుండి సంజాయసీ తీసుకోవాలన్నారు. వారి అటెండెన్స్ తనిఖీ చేయాలని ఆదేశించారు. సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు శాఖలతో సంబంధం లేకుండా ప్రభుత్వ ఆదేశాలననుసరించి అన్ని శాఖలఅధికారులు చెప్పిన ప్రతి పని చేయాలన్నారు. నరేగా పనులకు రోజువారీ లక్ష్యానికి మించి కూలీలను పనులకు తీసుకురావాలని, రోజుకు కనీసం నలభైఅయిదువేల మందికి పని కల్పించాలని తెలిపారు. జాయింటు కలెక్టరు ఒ. ఆనంద్ మాట్లాడుతూ మార్కెట్ గోదాములు, వి.ఎల్.సి.ఎ. సెంటర్లు, ఎస్.డబ్ల్యు.పి.సి. కేంద్రాల నిర్మాణాలకు కావలసిన స్థలసేకరణ పూర్తిచేయాలన్నారు. ధాన్యం సేకరణకు సంబంధించి ఇరవై అయిదువేల మెట్రిక్ టన్నులకు మిల్లర్ల నుండి ఎక్నాలడ్జెమెంటు జనరేట్ కాలేదని, మిల్లుల వద్ద అన్ లోడ్ చేసిన సరకుకు కూడా కొన్నిచోట్ల ఎక్నాలడ్జెమెంటు జనరేట్ చేయలేదని, ఇరవై నాలుగు గంటల లోపుల మిల్లులకు పంపిన మొత్తం ధాన్యానికి ఎక్నాలడ్జెమెంటు జనరేట్ కావాలని, లేనిచో మండల ప్రత్యేక అధికారులు భాద్యత వహించవలసి ఉంటుందని, వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రెవిన్యూ శాఖకు సంబంధించి సకాలంలో మ్యుటేషన్లు, కరెక్షన్లు సరిదిద్దాలని తెలిపారు. ఫీల్డ్ పి.ఒ.ఎల్.ఆర్. పనులు త్వరగా పూర్తిచేయాలని, గ్రామ రెవిన్యూ అధికారులు జమాబంది నిర్వహించి ప్రతి సర్వే సంబరులో సాగుదారుల వివరాలు సరిగ్గా ఉన్నది లేనిది పరిశీలించాలని, రికార్డులలో అవసరమైన మార్పులు చేపట్టి సరయైనరికార్డు తయారు చేయాలని తెలిపారు మ్యుటేషన్ సంబంధించి కొనుగోలు జరిగిన భూములు, చనిపోయిన వారి భూములు వారసులకు బదలాయింపు, పంపకాలు జరిగిన వివరాలను నమోదు పూర్తిచేయాలని, అదేవిధంగా 22(ఎ) భూముల వివరాలు అందజేయాలన్నారు.

ఈ సమావేశంలో ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి సి. విష్ణుచరణ్, జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.వి.రమణ, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.జి.కృష్ణాజి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా విద్యాశాఖాధికారి డా. ఎస్.డి.వి.రమణ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం కోరే ప్రభుత్వం మనది



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం నియోజకవర్గం కేంద్రంలో గల పురపాలక సంఘంలో శాశ్వత ప్రాతిపదికన పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సంక్షేమాన్ని కోరి వారి ఆరోగ్య పరిరక్షణకై ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ కానుకగా పురపాలక సంఘం సాధారణ నిధుల నుంచి సంవత్సర కాలానికి సరిపడ్డ వస్తువులను పంపిణీ చేసే కార్యక్రమం బుదవారం నాడు మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన చైర్ పర్సన్, ప్రజా ప్రతినిధులు సమక్షంలో పురపాలక కార్యాలయం వద్ద జరిగిన పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొని ఆయన చేతులు మీదుగా ఒక్కో స్త్రీ కార్మికరాలికి 3 కద్దరు చీరలు, 12 ఒంటి సబ్బులు, 6 కొబ్బరి నూనె 1/2 లీటర్లు డబ్బాలు అలానే పురుష కార్మికులకు కాకీ రంగు ఏక రూప దుస్తులు, దుప్పట్లు, సబ్బులు, కొబ్బరి నూనె డబ్బాలు చెప్పున 36 మంది కార్మికులకు అందచేయడం జరిగింది.ఈ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పురపాలక సంఘం సాస్విత కార్మికుల సంక్షేమం కోరి వారి ఆరోగ్య పరిరక్షణకొరకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని అందులో భాగంగానే ప్రతీ ఏడాది మన ప్రభుత్వం అందచేస్తున్న విధంగానే ఈరోజు పురపాలక సంఘంలో బట్టలు, ఆరోగ్య పరిరక్షణ వస్తువులను అందజేయడం జరుగుతుంది అని కావున మీరంతా కూడా ఈ వస్తువులను చక్కగా సద్వినియోగం చేసుకోవాలని మీ ఆరోగ్యం జాగ్రత్తగా ఉంచుకోవాలి అని పిలుపు ఇచ్చారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ బి గౌరీశ్వరి, వైస్ చైర్మన్ ఐ గున్నేశ్వర రావు, కమీషనర్ జే రామప్పల నాయుడు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, కో ఆప్షన్ కౌన్సిలర్ మీరువ వెంకట్రావు, వైసీపీ సీనియర్ నాయకులు టి శంకర్రావు, బోను అధినారాయన, వి నేతాజీ, శానిటరీ ఇన్స్పెక్టర్, మున్సిపల్ సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ క్షేత్రమ్‌లో కుడారై ఉత్సవం



**విజయనగరం:** ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీ క్షేత్రమ్‌లో కొలువైయున్న అష్టలక్ష్మీసమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో కుడారై ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ధనుర్మాస వేడుల్లో భాగంలో బుధవారం ఉదయం దేవాలయ అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు సంయుక్తంగా వేదమంత్రాల నడుమ కుడారై ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, నీరజమా మన్నే తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆనంద గజపతి ఆడిటోరియంలో రంగోలీ పోటీలు




**విజయనగరం,** సనాతన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందజేయడమే లక్ష్యంగా వాజి ఛానల్ గత 27 సంవత్సరాలుగా రంగోలి పోటీలను నిర్వహిస్తూ వస్తోందని వాజీ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ గణపతినీడి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఉదయం వాజీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ

ఈ ఏడాది కూడా జనవరి 12వ తేదీన ఆనందగజపతి ఆడిటోరియంలో రంగోలి పోటీలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ఏడాది రంగోలీ పోటీలలో 4 లక్షల 50 వేలరూపాయల విలువగల 750 బహుమతులను విజేతలకు అందించనున్నామని తెలిపారు. ఈ పోటీలలో ముగ్గు వేసే ప్రతి ఒక్కరికి బహుమతి అందించనున్నామని అన్నారు. బహుమతి ప్రదానోత్సవంలో ప్రముఖ టీవీ, సినీ ఆర్టిస్ట్ జ్యోతిరాయ్ (గుప్పెడు మనసు ఫేం జగతి) పాల్గొననున్నారు. 12వ తేదీ సాయంత్రం 4 గంటలకు ఆనందగజపతి ఆడిటోరియంలో వాజీ రంగోలీ, హౌసీ విజేతలకు బహుమతి ప్రదానోత్సవం జరుగుతుందని అన్నారు. డిసెంబర్ 31వ తేదీన వాజీ మెగా హౌసీలో ఫుల్ హౌసీ అయి, పేర్లు నమోదు చేసుకున్న అభ్యర్థులు నేరుగా ఆనందగజపతి ఆడిటోరియంలో జరిగే బహుమతి ప్రదానోత్సవానికి హాజరు కావాలని సూచించారు.

## ఘనంగా లాల్ బహదూర్ శాస్త్రి 57వ వర్ధంతి వేడుకలు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** స్వాతంత్ర్య సమరయోధుడు భారతదేశ రెండవ ప్రధానమంత్రి గా పేరుగాంచిన లాల్ బహదూర్ శాస్త్రి 57వ వర్ధంతి సందర్భంగా ద్రాక్షారామ లో నియోజకవర్గం బీసీ సేన అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించ్చారు అనంతరం ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఈ మహనీయునుకు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, టీడీపీ నాయకులు చింతపల్లి అర్జున్, బీజేపీ నాయకులు కేశవ రాఘవేంద్ర, సిపిఐఎం ఎల్ చీకట్ల వెంకటేశ్వరరావు, వెంటపల్లి భీమశంకరరావు, సంపతీ మూర్తి, ముప్పనపల్లి గణేష్, సాయ్యేడ్ పాజిల్, పీ. విజయ్ కుమార్, కె. రాంబాబు, ఏ. రామకృష్ణ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అనారోగ్యులు కచ్చితంగా బీట్‌రూట్ తినాలి



మన ఆరోగ్యాన్ని పెంపొందించే కూరగాయలు ఎన్నో.. అలాంటి వాటిలో బీట్‌రూట్ ఒకటి. బీట్‌రూట్ పోషకాల గని అని చెప్పాలి. దీనిలో విటమిన్ బీ6, విటమిన్ సి, ఫోలిక్ యాసిడ్, పొటాషియం, మెగ్నీషియం, ప్రోటీన్, ఐరన్, ఫాస్ఫరస్, డైటరీ ఫైబర్, గ్లుటమైన్, ఎమినో యాసిడ్స్, నైట్రేట్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు మన ఆరోగ్యాన్ని రక్షిస్తాయి. దీనిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ క్యాన్సర్ గుణాలు మెండుగా ఉన్నాయి. దీన్ని పచ్చిగా తిన్నా, జ్యూస్ చేసుకుని తాగినా, కూర వండుకుని, కట్‌లెట్స్ చేసుకుని డైట్‌లో చేర్చుకున్నా ఆరోగ్యానికి ఎంతో మంచిది. ప్రముఖ పోషకాహార నిపుణురాలు.. లవ్‌నీత్ బాత్రా బీట్‌రూట్ తీసుకోవడం వల్ల కలిగే లాభాలను ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా మనతో పంచుకున్నారు.

**బీపీ కంట్రోల్‌లో ఉంటుంది..** హైపర్‌టెన్షన్‌తో బాధపడేవారికి.. బీట్‌రూట్ మేలు చేస్తుందని లవ్‌నీత్ బాత్రా అన్నారు. బీట్‌రూట్‌లో ఉన్న నైట్రేట్స్ రక్త ప్రసరణను సులభతరం చేయడమే కాకుండా మొత్తం బ్లడ్ ప్రెజర్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది. దీంతో హైపర్‌టెన్షన్ నియంత్రణలో ఉంటుంది. బీపీ నియంత్రణలో ఉండడం వల్ల హార్ట్ ఎటాక్స్, స్ట్రోక్ వంటి సమస్యలేవి తలెత్తవు. . రక్త ప్రసరణ మంచిగా జరిగినప్పుడు గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రోజూ ఒక గ్లాస్ బీట్‌రూట్ జ్యూస్ తాగితే.. అద్భుతమైన ప్రయోజనాలు పొందవచ్చు.

**షుగర్‌కు చెక్..** బీట్‌రూట్‌లో ఆల్ఫా లిపోయిక్ యాసిడ్ ఉంటుంది, ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను తగ్గిస్తుంది, ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతుంది. ముఖ్యంగా, ఈ కూరగాయలలో సహజ చక్కెర కంటెంట్‌తో పాటు, ఫైబర్ అధిక మొత్తంలో ఉంటుంది. వీటన్నింటితో పాటు బీట్‌రూట్‌లో ఉండే పొటాషియం, ఫోలేట్ రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి.

**జీర్ణక్రియ మెరుగుపడుతుంది..** బీట్‌రూట్‌లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది పేగులో చెడు బాక్టీరియాను తొలగించి.. ఆరోగ్యకరమైన జీర్ణక్రియకు అనుమతిస్తుంది. బీట్‌రూట్ జ్యూస్ డిటాక్స్‌లా పనిచేస్తుంది. కడుపులోని యాసిడ్స్ క్రమబద్ధీకరించి జీర్ణక్రియ సాఫీగా సాగేలా చూస్తుంది.

**ఇమ్యూనిటీ బూస్ట్ అవుతుంది..** బీట్‌రూట్‌లో విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. విటమిన్-సి యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుదం. బీట్‌రూట్ మన డైట్‌లో తరచుగా తీసుకుంటే.. ఇమ్యూనిటీ పెరుగుతుంది.

**క్యాన్సర్‌కు చెక్..** బీట్‌రూట్‌లో యాంటీ క్యాన్సర్ గుణాలు సమృద్ధిగా ఉన్నాయి. తెల్లరక్తకణాల ఉత్పత్తిని బీట్‌రూట్ ప్రేరేపిస్తుంది. ఫలితంగా అసాధారణంగా జరిగే కణవిభజనను నిరోధిస్తుంది. ఇది యాంటీ క్యాన్సర్ ఏజెంట్‌గా పనిచేస్తుందని చెప్పవచ్చు. బీట్‌రూట్‌లో బిటాలెయిన్స్ అనే పోషకం ఉంటుంది. బీట్‌రూట్‌కు ఎర్రటి రంగునిచ్చేది ఇదే. ఇదో శక్తిమంతమైన యాంటీ ఆక్సిడెంట్. బీటాలెయిన్స్‌లో ఉన్న యాంటీక్యాన్సరస్ గుణాలు క్యాన్సర్ కణాలతో పోరాడతాయి.

# వీళ్లకు కిడ్నీలో రాళ్లు వచ్చే.. ప్రమాదం ఎక్కువ..!



మన శరీరంలో ఉన్న ముఖ్యమైన అవయవాల్లో కిడ్నీలు ఒకటి. మన శరీరమంతా ప్రవహించే రక్తాన్ని ఈ కిడ్నీలేశుద్ధి చేస్తాయి. ఎప్పటికప్పుడు రక్తంలో చేరే మలినాలను తొలగించి యూరిన్ రూపంలో బయటకు పంపుతాయి. కిడ్నీలు మన బాడీలోని యాసిడ్స్, బేస్‌లను స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. అంతేకాదు, కిడ్నీలు రక్తపోటును కంట్రోల్‌లో ఉంచుతాయి. ఎర్రరక్త కణాల ఉత్పత్తిని పెంచే హార్మోన్లనూ కిడ్నీలు తయారు చేస్తాయి, ఎముకలు బలంగా ఉండేలా సహాయపడతాయి. శరీరంలో మినరల్స్ సమతుల్యతను నియంత్రించడంలో కిడ్నీలు తోడ్పడతాయి. ప్రస్తుతం కాలంలో కిడ్నీలో రాళ్ల సమస్య ఎక్కువైంది. మూత్రపిండాల్లో రాళ్లు ఉంటే.. ఆ బాధ వర్ణణాతీం. ప్రశాంతంగా కూర్చోనీయదు, హాయిగా పడుకోనీయదు. చాలా సందర్భాల్లో నీళ్లు ఎక్కువగా తాగితే.. రాయి బయటకు వస్తుంది. కొన్ని సందర్భాల్లో రాయి మరీ పెద్దాగా ఉంటే.. దాన్ని ఆపరేషన్ చేసి బయటకు తీస్తారు.

రాళ్లు ఎలా ఏర్పడతాయి..

కిడ్నీలో రాళ్లు రెండు రకాలుగా ఉంటాయి. కాల్షియం అక్సినేట్, కాల్షియం ఫాస్పేట్. మూత్రంలో ద్రావణం, సాలిడ్ కంపోనెంట్ ఉంటుంది. సాలిడ్ కంపోనెంట్‌లో సోడియం, పొటాషియం, యూరిక్ యాసిడ్ కాల్షియంతో పాటు రకరకాల పదార్థాలుంటాయి. సాలిడ్ కంపోనెంట్‌లు మూత్రంలో కరగకుండా ఉంటే అవి చిన్న చిన్న గుళికలుగా మారుతాయి. మూత్రంలోని కొన్ని రసాయనాలు బయటకు వెళ్లకుండా లోపలే పేరుకుపోవటం వల్ల తలెత్తే స్ఫటికాలు కిడ్నీలో రాళ్లకు దారితీస్తాయి. ఇవి మూత్రకోశంలో కదులుతుంటాయి కూడా. సాధారణంగా ఆక్జలేట్ లేదా ఫాస్ఫరస్‌లతో క్యాల్షియం కలవటం వల్ల ఏర్పడే రాళ్లే ఎక్కువగా కనిపిస్తుంటాయి. మన శరీరం ప్రోటీన్‌ను వినియోగించుకునే క్రమంలో వెలువడే యూరిక్ యాసిడ్‌తోనూ రాళ్లు ఏర్పడొచ్చు.

నీళ్లు సరిగ్గా తాగకపోయినా..

మనం సరిపడా నీళ్లు తాగితే.. మన శరీరంలోని లోపలి నుంచి శుభ్రం అవుతుంది. మన శరీరం మొత్తం డీటాక్స్ అవుతుంది. సరిపడా నీళ్లు తాగకపోతే.. రాళ్లు ఏర్పడటానికి దారితీసే పదార్థాలు కిడ్నీలో పేరుకుంటాయి. నీరు ఎక్కువగా తాగటం వల్ల రాళ్లు ఏర్పడటానికి దారితీసే పదార్థాలు పలుచగా అవుతాయి. దీంతో ఇవి మూత్రంతో పాటు తేలికగా బయటకు వచ్చేస్తాయి. రోజూ కనీసం 8 గ్లాసుల నీళ్లు తాగాలి.

తగినంత కాల్షియం తీసుకోకపోయినా..

ఆహారం ద్వారా తగినంత క్యాల్షియం తీసుకోకపోయినా కిడ్నీలో రాళ్లు ఏర్పడే అవకాశం ఉంది. తగినంత క్యాల్షియం లేకపోతే.. మూత్రంలో ఆక్జలేట్ స్థాయులు పెరిగి రాళ్లు ఏర్పడొచ్చు. కాబట్టి వయసుకు తగినట్టుగా క్యాల్షియం తీసుకునేలా చూసుకోవాలి. 50 ఏళ్లు పైబడిన మగవారికి రోజుకు 1,000 మిల్లీగ్రాముల క్యాల్షియం అవసరం. అలాగే 800-1,000 ఐయూ విటమిన్ డి కూడా తీసుకోవాలి. ఇది క్యాల్షియాన్ని శరీరం గ్రహించుకోవటంలో తోడ్పడుతుంది.

డయాబెటిస్..

కిడ్నీ స్టోన్స్, డయాబెటిస్ మధ్య డైరెక్ట్ రిలేషన్ ఉందని పరిశోధకలు అంటున్నారు. మధుమేహం ఉన్నవారిలో ఎసిడిక్ మూత్రం ఉంటుంది. మూత్రంలో యూరిక్ యాసిడ్ అధికంగా చేరితే.. కిడ్నీలో రాళ్లు వచ్చే ముప్పు పెరుగుతుంది. కాబట్టి షుగర్ పేషెంట్స్ చాలా జాగ్రత్తగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. మంచి లైఫ్‌స్టైల్ ఫాలో అవుతూ, క్రమం తప్పకుండా వ్యాయమం, సరిపడా నీరు తాగడం, పోషకాహారం తీసుకుంటే కిడ్నీలో రాళ్లను నివారించవచ్చని అంటున్నారు.

ఉప్పు ఎక్కువగా తీసుకున్నా..

సోడియం అధికంగా తీసుకున్నా.. కిడ్నీలో రాళు వచ్చే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. శరీరంలో సోడియం స్థాయిలు పెరిగితే.. మూత్రంలో క్యాల్షియం స్థాయులు పెరిగేలా చేస్తుంది. రోజుకు 2,300 మిల్లీగ్రాముల సోడియం తీసుకోవచ్చు.

ప్రొటీన్ ఎక్కువగా తీసుకున్నా..

మాంసాహారం నుంచి వచ్చే ప్రొటీన్ ఎక్కువగా తీసుకుంటే.. కిడ్నీలో రాళ్ల ముప్పు పెరుగుతుంది. మాంసం, చికెన్, గుడ్లు, సముద్ర రొయ్యలు, చేపల వంటివి ఎక్కువగా తింటే వీటి ద్వారా లభించే ప్రొటీన్.. మూత్రంలో యూరిక్ యాసిడ్ మోతాదులు పెరిగేలా చేస్తుంది. ప్రొటీన్‌ను మరీ ఎక్కువగా తీసుకుంటే రాళ్లు ఏర్పడకుండా చూసే సిట్రేట్ స్థాయులు కూడా పడిపోతాయి.

కాఫీ/టీ ఎక్కువగా తాగినా..

కాఫీలో కెఫిన్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది మూత్రంలో కాల్షియం మొత్తాన్ని పెంచే అవకాశం ఉంది. కూల్ డ్రింక్స్, కార్బోనేటేడ్ డ్రింక్స్‌కు కూడా దూరంగా ఉండాలి. వీటిలో ఫాస్ఫేట్ ఎక్కువగా ఉంటుంది. ఇవి రెండూ కిడ్నీ రాళ్లకు దారితీసేవే.

# సోంపు వల్ల ప్రయోజనాలు



కరోనా సమయం నుండి ఇప్పటి వరకు చాలా మంది ఇంటికే పరిమితమై ఆఫీస్ వర్క్ కూడా ఇల్లలోనే చేయడం వల్ల అధిక బరువు, పొట్ట పెరగడం తో పాటు అనేక ఇతర ఆరోగ్య సమస్యలను కూడా ఎదుర్కొంటున్నారు. శరీర బరువు కన్నా పొట్ట అధికంగా ఉంటే చూడటానికి అసహ్యంగా ఉంటుంది. ఇది కేవలం సౌందర్య సమస్యగా మాత్రం పరిగణించవద్దు. ఇది కూడా ఒక ప్రధాన ఆరోగ్య సమస్య. ఎందుకంటే శరీరంలోని ఇతర భాగాలలో కొవ్వు పేరుకుపోవడం కంటే కడుపులో కొవ్వు పేరుకుపోవడం చాలా ప్రమాదకరం. శరీర బరువుతో సులభంగా లావు అవుతారు కానీ, ఆ తర్వాత బరువు తగ్గడం, పొట్ట తగ్గించుకోవడానికి చాలా కష్టపడాల్సి వస్తుంది.

అందుకోసం డైట్ ఫాలో అవ్వడం, వివిధ రకాల వ్యాయామాలు చేయడం, యోగ, జిమ్ లు రకరకాలుగా ప్రయత్నిస్తుంటారు. కానీ ఫలితం మాత్రం సూన్యంగానే కనబడుతుంది. అయితే మీకు తెలియని విషయం ఏంటంటే మన వంటగదిలో పదార్థాలే మీ బరువు తగ్గిస్తాయని తెలుసుకోకపోవడం. మన వంట గదిలో ఉండే సోంపు శరీర బరువు ను తగ్గించడంతో పాటు, పొట్టను కూడా కరిగించే సత్తా సోంపుకు ఉంది. మరి సోంపుతో అధిక బరువుతో పాటు , పొట్ట కొవ్వును ఎలా కరించాలో ఇప్పుడు చూద్దాం..

సోంపు: సాధారణంగా హొటల్స్ కు వెళ్ళినప్పుడు భోజనం తర్వాత వారు తప్పనిసరిగా సోంపును సర్వ్ చేస్తారు. ఎందుకో తెలుసా సోంపులో నోటిని రిఫ్రెష్ చేస్తుంది మరియు జీర్ణశక్తి పెంచుతుంది. సోంపులో ఉండే యాంటీఆక్సిడెంట్స్, ఫైబర్ మినిరల్స్ కొవ్వు కరిగించి, బరువు తగ్గడానికి సహాయపడటమే కాకుండా తినే ఆహారంలోని పోషకాలను శోషించి , ఆకలిని తగ్గించడానికి సహాపడుతుంది.

బరువు తగ్గడానికి సోంపు ఏవిధంగా తీసుకోవాలి: బరువు తగ్గడానికి రాత్రి పడుకునే ముందు సోంపును ఒక గ్లాసులో నీటిలో వేసి నానబెట్టాలి, ఉదయం నిద్రలేవగానే పరగడపుతో తాగాలి. అలాగే సోంపు టీ కూడా తయారుచేసి తీసుకోవచ్చు.

జీర్ణశక్తిని పెంచే సోంపు: సోంపు వాటర్ కానీ, టీ కానీ ఉదయం పరకడుపున తీసుకోవడం వల్ల జీర్ణక్రియకు సంబంధించిన కణాలు ఉత్తేజితమైన జీర్ణశక్తిని పెంచి, జీర్ణక్రియను వేగవంతం చేసి బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

ఆకలి తగ్గిస్తుంది: సోంపులో అధికంగా ఫైబర్ కంటెంట్ ఉండటం వల్ల ఉదయానే ఈ నీటిని తాగి, గింజలు నమిలి మింగడం వల్ల ఈ ఫైబర్ కంటెంట్ ఎక్కువ సేపు ఆకలి కాకుండా చేసి, ఎక్కువ ఆహారం తినకుండా అడ్డుకుంటుంది. దాంతో బరువు తగ్గడం సులభం అవుతుంది.

సోంపు సహజ డిటాక్సిఫైయర్ గా పనిచేస్తుంది: ఉదయం పరకడుపున లేదా భోజనం చేసిన వెంటనే సోంపు తీసుకోవడం వల్ల ఇది న్యాచురల్ డిటాక్సిఫైయర్ గా పనిచేస్తుంది. ఇది శరీరంలోని టాక్సిన్స్ ను తొలగించి జీర్ణవ్యవస్థ ప్రశాంతంగా జరిగేలా చేస్తుంది.

సోంపు వాటర్ లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి: సోంపులో జింక్, భాస్వరం, సెలీనియం, మాంగనీస్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి.ఈ యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షిస్తాయి. ఫ్రీ రాడికల్స్ శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని కలిగిస్తాయి. ఇది ఊబకాయంతోపాటు ఇతర వ్యాధులకు దారితీస్తుంది.

సోంపు లేదా సోంపు వాటర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది : గ్యాస్ట్రిక్ రసాన్ని ఉత్పత్తిని పెంచి జీర్ణక్రియలో సహాయపడే ఎస్ట్రాగోల్, ఫెంచాన్, అనెథోల్, ఫైటోఈస్ట్రోజెన్లు వంటివి సోంపులో ఉంటాయి.ఇది తిన్న ఆహారం చక్కగా జీర్ణం కావడంతో బరువు తగ్గడం సులభం అవుతుంది.

శరీరంలో అదనపు నీటిని తొలగించడంలో.. ఫెన్నెల్ టీ లేదా నీరు తాగడం వలన శరీరంలో ఉండే అదనపు నీటిని తొలగించడంలో సహాయపడతాయి. శరీరంలో ఉన్న అదనపు నీటిని శరీరంలో నిల్వ లేకుండా చేయడంలో సహాయపడుతుంది.

సోంపు దగ్గు, కఫానికి మేలు చేస్తాయి సోపులోని అనిథోల్, సినియోల్ వంటి రసాయనాలు శ్వాసకోశ వ్యాధులకు మంచి ఔషధం. సోంపు దగ్గు, కఫానికి మేలు చేస్తాయి. ఆస్తమా, అలర్జీ వంటి వ్యాధులు ఉన్నవారికి ఇది మంచిది. సోంపు తినడం వల్ల శ్వాస శుద్ధి అవుతుంది.సోపు రక్తాన్ని కూడా శుద్ధి చేస్తుంది. ఇది రక్తం నుండి విషాన్ని తొలగిస్తుంది. రుమాటిజంకు సోంపు ఒక ఔషధం. సోంపు రక్తంలోని యూరిక్ యాసిడ్‌ను తొలగించగలవు.

మహిళలకు స్త్రీలకు సోంపు మంచి ఆహారం అని చెప్పవచ్చు. బహిష్టు సమయంలో వచ్చే ప్రీమెన్‌స్ట్రల్ సిండ్రోమ్ మరియు బాడీ నొప్పులకు ఇది మంచి మందు. సోంపు వాటర్ ను ప్లేయిన్ గా తీసుకోవడానికి ఇష్టపడని వారు అందులో పసుపు, దాల్చిన చెక్క, నిమ్మరసం వంటివి మిక్స్ చేసుకోవచ్చు,..

ఫెన్నెల్ వాటర్ ఒక కప్పు వేడి నీటిలో ఒక టీస్పూన్ సోపు పొడి, అర టీస్పూన్ పసుపు పొడి, అల్లం పొడి మరియు పావు టీస్పూన్ దాల్చిన చెక్క పొడి కలపండి. మీరు దానికి నిమ్మరసం మరియు తేనె జోడించవచ్చు.

సోంపు శరీరం యొక్క జీర్ణక్రియ ప్రక్రియను బలోపేతం చేయడం ద్వారా బొడ్డు కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది.

పసుపు బరువు తగ్గడానికి సహాయపడే వాటిలో పసుపు ఒకటి. పసుపు కొవ్వును తగ్గించే సాధనం కూడా. ఇది శరీరం నుండి విషాన్ని తొలగించడంలో కూడా సహాయపడుతుంది. ఇందులోని కర్క్యుమిన్ ఈ ప్రయోజనాన్ని ఇస్తుంది.

దాల్చిన చెక్క ఇందులో ఉండే మరో పదార్థం దాల్చిన చెక్క, ఇది కొవ్వు మరియు పొట్ట కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. శరీరంలో వేడిని పెంచి, కుళ్లిపోయే ప్రక్రియను బలపరిచే వాటిలో దాల్చిన చెక్క కూడా ఒకటి. ఇది మంచి జీర్ణక్రియకు కూడా మంచిది. ఇది బెల్లీ ఫ్యాట్‌ని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.

అల్లం కొవ్వు, కొవ్వు మరియు పొట్టను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులోని జింజెరాల్స్ ఈ ప్రయోజనాన్ని అందిస్తాయి. అల్లంలో కొవ్వును తగ్గించే గుణాలు కూడా ఉన్నాయి. ఇది శరీరంలో వేడిని పెంచుతుంది తద్వారా జీర్ణక్రియ ప్రక్రియను బలోపేతం చేస్తుంది మరియు బొడ్డు కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది.

నిమ్మకాయ నిమ్మకాయ పొట్ట మరియు కొవ్వును తగ్గించడంలో సహాయపడే మరొక పదార్థం. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు సహకరిస్తాయి. . విటమిన్ సి యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. అదేవిధంగా, తేనె బరువు తగ్గడానికి మంచిది మరియు నిమ్మకాయలో విటమిన్ సి మరియు సిట్రిక్ యాసిడ్ చాలా ఉన్నాయి. ఇవన్నీ శరీరంలోని కొవ్వును తగ్గించడంలో సహాయపడే అంశాలు. ఇవి కొవ్వును కరిగిస్తాయి.

# ఈ కూరగాయలు మీ డైట్‌లో చేర్చుకుంటే.. షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది



డయాబెటిస్ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజారోగ్య సమస్య. మన సమాజంలో నూటికి 13 మంది దీంతో బాధపడుతున్నారని అంచనా. మున్ముందు దీని బారినపడే వారి సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశముందని ప్రపంచ ఆరోగ్యసంస్థ(%ఔ ూ%), భారతీయ వైద్య పరిశోధన మండలి హెచ్చరిస్తున్నాయి. షుగర్ వ్యాధి ఒక్కసారి వస్తే.. జీవితాంతం నయం అయ్యే సమస్య కాదు. డయాబెటిక్ పేషెంట్స్ రక్తంలో గ్లూకోజు స్థాయిలు నియంత్రణలో లేకపోతే.. కంటి సమస్యలు, కిడ్నీ వ్యాధులు, నాడులు దెబ్బతినటం, పాదాల మీద పుండ్లు పడటం వంటి తీవ్ర దుష్ప్రభావాలు ఎదుర్యే ప్రమాదం ఉంది. మందులతో, జీవనశైలి మార్పులు, పోషకాహారంతో రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంచుకోవాలని నిపుణులు చెబుతున్నారు. షుగర్ పేషెంట్స్ వాళ్లు తీసుకోవలసిన ఆహారంలో జాగ్రత్తలు తీసుకోవాలని అంటున్నారు. రక్తంలో చక్కెర స్థాయిలను పెంచకుండా ఉండే.. తక్కువ - గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాడం చాలా ముఖ్యం. కొన్ని ఆహార పదార్థాలను మన డైట్‌లో చేర్చుకుంటే.. డయాబెటిస్ కంట్రోల్ ఉంటుందని సూచిస్తున్నారు.

**కాకరకాయ..** షుగర్ పేషెంట్స్ వారి డైట్‌లో తరచుగా కాకరకాయ తీసుకుంటే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఇందులో ఉండే పాలిపెప్టయిడ్-పి, విసైన్ రక్తంలో ఉన్న గ్లూకోజ్ స్థాయిని తగ్గించడంలో తోడ్పడతాయి. కాకరకాయలోని పోషకాలు.. ఇన్సులిన్‌లా పనిచేస్తాయి. కణాలకు శక్తి కోసం గ్లూకోజ్‌ను ఉపయోగించేందుకు సహాయపడతాయి. షుగర్ పేషెంట్స్‌కు కంటి సమస్యలు వచ్చే ముప్పు ఎక్కువగా ఉంటుంది. కాకరకాయలోని విటమిన్ ఏ కళ్లకు మేలు చేస్తుంది. కాకరకాయలోని యాంటీ వైరల్ క్రోబియల్, యాంటీ వైరల్ గుణాలు రక్తాన్ని శుద్ధి చేస్తాయి. పేగుల్లో చేరిన మలినాలు తొలగుతాయి.

**బ్రకోలీ..** క్రూసిఫరస్ కుటుంబానికి చెందిన బ్రోకలీ.. షుగర్ పేషెంట్స్‌కు సూపర్ ఫుడ్ అని చెప్పొచ్చు. దీనిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. దీనిలో కేలరీలు తక్కువగా ఉంటాయి, నీటి కంటెంట్, ప్రొటీన్ ఎక్కువగా ఉంటాయి. ఇందులో విటమిన్ సి, విటమిన్ కె, పొటాషియం, ఫోలేట్, ఐరన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. బ్రకోలీ మీ డైట్‌లో చేర్చుకుంటే.. రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి. అలాగే, ఇది మీ గట్ ఆరోగ్యం రక్షిస్తుంది. కొలెస్ట్రాల్ కంట్రోల్‌లో ఉంచుతుంది. కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

**పాలకూర..** ఆకు కూరలు మన ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తాయి. ముఖ్యంగా.. పాలకూరలో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ కె1, ఫోలిక్ యాసిడ్, ఐరన్, కాల్షియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఫైబర్, ప్రొటీన్, మెగ్నీషియం, బీటా కెరోటిన్ కూడా ఉంటాయి. పాలకూరలో ఉండే అధిక ఫైబర్ కంటెంట్ వల్ల మీ బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారు.. వారి డైట్‌లో పాలకూర తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

**బీన్స్..** మన శరీరంలో ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచే శక్తి బీన్స్‌కు ఉంది. ఇవి మీ రక్తప్రవాహంలోకి చక్కెరను నెమ్మదిగా విడుదల చేయడానికి సహాయపడుతుంది. ఇందులో ఫోలేట్, కాల్షియం, ఐరన్, విటమిన్ ఎ, విటమిన్ కె, మెగ్నీషియం, ఫాస్పరస్, పొటాషియం, ఫైబర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి దీనిలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. ఫైబర్ అధికంగా ఉంటుంది.

**బెండకాయ..** బెండకాయలో.. పాలీశాకరైడ్, ఫ్లేవనాయిడ్ యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. దీనిలో యాంటీ డయాబెటిక్ లక్షణాల వల్ల.. రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్ ఉంచుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. బెండకాయను మీ ఆహారంలో క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల.. రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటుంది.

# ఈ ఆకుల్ని రోజూ తీసుకుంటే ఆ ప్రమాదకర వ్యాధులన్నీ దూరం



ప్రకృతిలో లభించే వివిధ రకాల మొక్కలు, చెట్లలో అద్భుతమైన ఔషధ గుణాలుంటాయి. ఈ ఆకులను సరైన రీతిలో సేవిస్తే ఎల్లప్పుడూ ఫిట్ అండ్ హెల్తీగా ఉంటారు. ఆకులతో వైద్యం అనేది అనాదిగా ఉన్నదే. ఈ ఆకుల వినియోగంతో ఎన్నోరకాల ప్రమాదకర వ్యాధులు కూడా ఇట్టే దూరమౌతాయి.

వేప ఆకులు: వేపలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. వేపలో ఉండే పోషకాలు వివిధ రకాల వ్యాధుల్ని దూరం చేస్తుంది. ఈ ఆకులతో మధుమేహం నియంత్రణలో ఉంటుంది. వేపాకులతో ఇమ్యూనిటీ పెరుగుతుంది. వ్యాధుల్ని దూరం చేసేందుకు పనిచేస్తాయి. నోటి దుర్గంధం, పళ్ల స్వెల్లింగ్ దూరం చేయడంలో అద్భుతంగా ఉపయోగపడుతుంది.

తులసి ఆకులు: తులసి ఆకుల్లో ఔషధ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో పోషక పదార్థాలు చాలా వ్యాధుల్ని దూరం చేయడంలో ఉపయోగపడతాయి. తులసి ఆకులు తినడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. జలుబు, దగ్గు సమస్య దూరం చేసేందుకు ఉపయోగపడతాయి. చర్మం, కేశాలు, ఆరోగ్యానికి చాలా మంచిది.

పుదీనా ఆకులు: పుదీనా ఆకులు ఆరోగ్యానికి చాలా లాభదాయకం. పుదీనా ఆకులను పరగడుపున తీసుకంటే జీర్ణ సంబంధ సమస్యల్నించి ఉపశమనం పొందవచ్చు. ఇందులో ఉండే పోషకాలు చలవ చేస్తాయి. పుదీనా ఆకులతో గ్యాస్, బ్లోటింగ్, ఎసిడిటీ వంటి సమస్యలు దూరమౌతాయి.

జామాకులు: జామాకుల్లో పోషక పదార్థాలు పుష్కలంగా ఉంటాయి. ఈ అకుల్ని తినడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. జామాకులతో జలుబు, దగ్గు వంటి సమస్యలు దూరమౌతాయి. జామాకుల్ని ఉడికించి తీసుకుంటే డయాబెటిస్ తగ్గుతుంది.

కరివేపాకులు: కరివేపాకుల ఉపయోగం సాధారణంగా వంటల్లో ఉపయోగిస్తారు. ఈ ఆకుల్లో అద్భుతమైన ఔషధ గుణాలుంటాయి. కరివేపాకుల్ని పరగడుపున తీసుకోవడం వల్ల డయాబెటిస్‌కు లాభదాయకం. కరివేపాకు గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువ. బ్లడ్ షుగర్ నియంత్రిస్తాయి.

## ప్రశాంతి నికేతన్ స్కూల్‌లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని ప్రశాంతి నికేతన్ ఎంవివిస్ మూర్తి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో బుధవారం సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. హై స్కూలు విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి సంతోషంతో రంగవల్లిలు దిద్దుతూ , భోగిమంటలతో, హరిదాసు కీర్తనలతో రైతుల హడావుడితో, కోడిపందాలతో. గాలిపటాల ఎగరవేతలతో , గోదాదేవి అలంకరణతో , మన తెలుగు సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా సంక్రాంతి పండగ జరుపు కున్నారు. భోగభాగ్యాలతో భోగిపండగ , సుఖసంతోషాలతో సంక్రాంతి , కళకళలాడుతూ కనుమ జరుపుకొని అందరూ ఆయురారోగ్యాలతో వర్ధిలాల్లని స్కూల్ కరెస్పాండంట్ డి వి శ్రీనివాసరావు విద్యార్థులు కు , వారి తల్లిదండ్రులకు , స్కూల్ సిబ్బంది కి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎం.వి.ఆర్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు తన కార్యాలయంలో న్యూస్ 20 20 క్యాలెండర్ ను ఆయన చేతుల మీదగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం, సంక్రాంతి ప్రజలందరికీ ఆయు ఆరోగ్యాలు ఇవ్వాలని ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.ఆర్ యువసేన, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భారతి స్కూల్ లో సంక్రాంతి సంబరాలు



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): ఆరిలోవ భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ సెక్టార్ 2 నందు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ 13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భోగి మంటలు పాలు పొంగించడం చిన్నపిల్లలకు భోగి పళ్ళు పోయడం మన పూర్వీకులు అనేక రకాల స్వీట్లు తయారు చేయడం అరిసెలు బూరెలు మైసూరు పాకము పొంగడాలు అప్పాలు, రాగి రొట్టెలు అనేక రకమైన పిండి వంటలు తయారు చేసి వస్తు మార్పిడి చేయడం జరిగింది. సంస్థ అధినేత శ్రీ ఎంవి రావు దంపతులు,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తల్లిదండ్రులుపాల్గొన్నారు.

## ప్రజల్లో భక్తి భావన పెరిగాయి




పరవాడ, (విశాఖ సమాచారమ్): సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరవాడ మండలం పరవాడ, నాయుడుపాలెం, వాడచీపురుపల్లి, ధర్మరాయుడుపేట, లంకెలపాలెం, వెన్నెలపాలెం గ్రామాల్లో విస్తృతంగా నెలరోజులపాటు మేలుకొలుపు కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం తెల్లవారుజాము 4 గంటల నుండి భగవంతుని నామం పలుకుతూ పల్లకీల్లో భగవంతుని ఊరేగిస్తూ నగర మరియు గ్రామ పురవీధుల్లో భగవంతుని నామం చేస్తూ తిరగటం వలన ప్రజల్లో భక్తి భావం పెరిగి భక్తిశ్రద్ధలు పెరుగుతున్నాయని ఫౌండేషన్ సభ్యులు అంటున్నారు. గురువారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ప్రతి గ్రామ పంచాయతీ కేంద్రాల్లో స్వామి వివేకానంద ఫోటో ఏర్పాటు చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ ధర్మప్రచారక్ వెన్నల అప్పలనాయుడు, మాతృమూర్తులు, మండల కమిటీ సభ్యులు మల్లిమడుగుల నాగ పేర్రాజు, వానపల్లి అప్పలరాజు, సిరికి అప్పారావు, కడిమి శెట్టి శ్రీనివాసరావు, దుంగల అప్పారావు, బి బాబురావు, గ్రామం కమిటీ, దేవాలయం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానంలో అయ్యప్ప స్వామి మకర జ్యోతి దర్శన వేడుకలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని గవరపాలెం లో శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానం లో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయంలో మకర జ్యోతి దర్శన వేడుకలు ఈ ఏడాది అత్యంత ఘనంగా నిర్వహిస్తామని ఆలయ ప్రధాని గురుస్వామి మద్దాల నారాయణరావు తెలిపారు. బుధవారం అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ అయ్యప్ప వేడుకల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూఈ సంవత్సరం ప్రత్యేకత భక్తులు ఇచ్చిన బంగారంతో స్వామివారికి బంగారు వజ్ర కవచం తయారు చేసామని, ఉత్తరాంధ్రలోనే మొట్టమొదటిసారిగా అనకాపల్లి గౌరీ పంచాయతీ దేవాలయ అయ్యప్ప స్వామి ఆలయంలోఈ నెల 14 ,15 తేదీల్లో మకర జ్యోతి దర్శనం వేడుకలతో పాటు అయ్యప్ప స్వామి మూల విరాట్ పంచామృత అభిషేకాలు, అయ్యప్ప స్వామి వారి సుమారు వంద తులాల బంగారు ఆభరణాలు ఊరేగింపు, అనంతరం స్వామివారికి ఆభరణాలు అలంకరించడం.మకర జ్యోతి దర్శనం ఉంటుందని తెలియజేశారు. ఈ ఊరేగింపులో కేరళ వాయిద్యాలు, మహిళలు దాండియా, భయంకర పులి వేషాలు తప్పుడుగుళ్ళు, కాంగో కోలాటకాలు, వంటి సంస్కృతి కార్యక్రమాలు ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమమునకు దేవాలయ అర్చకులు. పొందూరు సూర్య నారాయణ శాస్త్రి,శేషు, సాయి ,ఆలయ అధ్యక్షులు బొడ్డేడ సన్యాసినాయుడు కార్యదర్శి బుద్ధ రమణాజీ కోశాధికారి కర్రి శివ సూర్యనారాయణ అయ్యప్ప స్వామి ఆలయ కన్వీనర్ పెంటకోట ఉమామహేశ్వరరావు

కో కన్వీనర్ పిల్ల సూరిప్పారావు ఈ కార్యక్రమాలకు పర్యవేక్షకులు భీమర శెట్టి నూకేష్ మరియు పాలకవర్గ సభ్యులు అయ్యప్ప మాల ధరించిన స్వాములు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

## అనకాపల్లి ఎంపీడీవో చంద్రశేఖర్ హఠాన్మరణం

### నివాళులర్పించిన మంత్రి అమర్నాథ్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి ఎంపీడీవో డబ్బీరు చంద్రశేఖర్ మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు.సింహాచలంలోని శ్రీనివాసనగర్ కాలనీలో నివాసముంటున్న చంద్రశేఖర్ కు మంగళవారం రాత్రి గుండెపోటు వచ్చింది. కుటుంబ సభ్యులు అతనిని హుటాహుటిన కేజీహెచ్ కు తరలించగా అప్పటికే ఆయన మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమర్నాథ్ బుధవారం ఉదయం కేజీహెచ్ కి వెళ్లి చంద్రశేఖర్ పార్థివ దేహం వద్ద నివాళు లర్పించారు.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. చంద్రశేఖర్ కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు...

చంద్రశేఖర్ కు నివాళులర్పించిన వారిలో అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, పలువురు సర్పంచులు, జిల్లాలోని ఎంపీడీవోలు, సెక్రటరీలు, ఈవోఆర్డీలు తదితరులు ఉన్నారు.

## అపోలో హాస్పిటల్ నందు ఫుట్‌క్లబ్ అవగాహన సదస్సు



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): అపోలో హాస్పిటల్ స, ఆరిలోవ/హెల్త్ సిటీ వారు ఆరోగ్య సంరక్షణ పట్ల అత్యంత శ్రద్ధ కలిగి ఉత్తమ వైద్య సేవలను అందించుటకు నిరంతరం కృషి చేస్తుంటారు. అందులో భాగంగానే అపోలో హస్పిటల్స్/హెల్త్ సిటీ వద్ద ఫుట్ క్లబ్ ఏర్పాటు చేశారు. అపోలో హాస్పిటల్స్ నందు ఈ క్లబ్ ఏర్పాటునకు డాక్టర్ రవిచంద్ర, పిడియాట్రిక్ ఆర్థోపెడిక్ సర్జన్ ప్రముఖ పాత్ర పోషించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ రవిచంద్ర ఫుట్ క్లబ్ అనేది పుట్టుకతో సంభవించు వంకర పాదాలు అని, ఇది నవజాతి శిశువులపైన ప్రభావితమవుతుందన్నారు. చిన్నారులలోని ఈ శారీక ఇబ్బందితోపాటు, వారి తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులు అనుభవించు మానసిక బాధ అధికంగా ఉంటుంది. అలాంటి చిన్నారుల కోసమే ఈ ఫుట్ క్లబ్‌ను ఒక స్వీయ సహాయక వర్గంగా ఏర్పాటు చేసినట్లు, ఇది తల్లిదండ్రులకు ఎంతో ప్రయోజనకారిగా సహాపడుతుందన్నారు.

ఈ విధంగా వంకర పాదాలలో జన్మించిన పిల్లలకు వైద్యం చేయించకుండా వదిలేస్తే, అసాధారణ పాదం స్థితి కారణంగా వారు కొన్ని పనులు నిర్వర్తించలేరు. 2022వ సంవత్సరంలో వైజాగ్‌లోని అపోలో హాస్పిటల్స్ నందు వంకర పాదాలు (క్లబ్ ఫుట్) సవరించు చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు డాక్టర్ రవిచంంద్ర వివరించారు. 2022 లోను మరియు అంతకు ముందు క్లబ్ ఫుట్ చికిత్స చేయించుకున్నవారు ఈ క్లబ్ ఫుట్ ఏర్పాటు సదస్సుకు హాజరయ్యారు. అలా హాజరైన వారిలోని ఒక 12 ఏళ్ళ బాలిక, తన వంకర పాదాలకు బాల్యంలోనే చికిత్స చేయించారని, తన చికిత్స విజయవంతమై, తన పాదాలు సాధారణ స్థితి కలిగి అందరి లాగా అన్ని కార్యక్రమాలలో పాల్గొనగలుగున్నానని, క్లబ్ ఫుట్‌తో బాధపడుతున్న పిల్లల తల్లిదండ్రులకు ప్రేరణను మరియు మనోధైర్యం అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ఉదయ్ కుమార్, సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ & మాజీ హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్, కేజీహెచ్ వారు పాల్గొని తల్లిదండ్రులకు క్లబ్ ఫుట్ మరియు చికిత్స పట్ల అవగాహన కలిగించారు మరియు డాక్టర్ రవిచంద్ర చేస్తున్న కృషిని అభినందించారు. ఒత్తిడి రహిత చికిత్సను పూర్తి చేసుకోవడంలో కుటుంబాలకు సహాయంగా నిలిచేందుకు ఈ స్వీయ సహాయక వర్గాన్ని వారికి చేరువగా తీసుకువెళ్లేలా మెరుగు పరచాలని డాక్టర్ రవిచంద్ర తెలిపారు.

## జీ తెలుగులో మృణాల్ ఠాకూర్ తో జనవరి 14 ,15 తేదీల్లో సంక్రాంతి సంబరాలు

విజయవాడ, (విశాఖ సమాచారమ్): 2023 2022 ఏడాదిలో అద్భుతమైన సీరియల్స్, సూపర్ హిట్ కార్యక్రమాలు మరియు సినిమాలతో తెలుగు రాష్ట్రాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది జీ తెలుగు. అంతేకాకుండా పండుగల సమయంలో ప్రత్యేక కార్యక్రమాలతో కూడా ఆకట్టుకుంది. ఈ సంక్రాంతి పండుగకు మరింత వినోదాన్ని అందించబోతోంది . ఇందులో భాగంగా జనవరి 14 వ తేదీ ఉదయం 9 గంటలకు సంక్రాంతి సంబరాలు మొదటి భాగం ప్రసారం కానుంది . టీవీ స్టార్స్ పాటు ఎనర్జిటిక్ యాంకర్లు రవి , శ్యామల తమ అద్భుతమైన యాంకరింగ్తో అలరించారు . అంతేకాకుండా కొన్ని ఆహ్లాదకరమైన గేమ్లు మిమ్మల్ని కచ్చితంగా అలరిస్తాయి . ఆద్యంతం ఆకట్టుకునే కార్యక్రమాలు , జీ కుటుంబ సభ్యుల ఆటాపాటలు ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాయి . సంక్రాంతి సంబరాలకు ప్రత్యేక అతిథిగా హాజరైన క్యూట్ మరియు బబ్లీ మృణాల్ ఠాకూర్ అందరి హృదయాలను గెలుచుకున్నారు . ప్రేక్షకుల్లానే , ఆమె కూడా టీవీ స్టార్స్ యొక్క పర్ఫార్మెన్సు చూసి మైమరచిపోయారు . వాటిలో లీనమైపోయి వీక్షించారు . సంక్రాంతి సంబరాల్లో భాగంగా టీవీ స్టార్స్ని రెండు టీమ్లుగా విభజించారు . ఈ రెండు టీమ్లకు హరిత , అన్నపూర్ణమ్మ లీడర్లుగా వ్యవహరించారు . ఈ రెండు టీమ్ల మధ్యే డ్యాన్స్ పర్ ఫార్మెన్సు , ఆటలు , కుండ పగులగొట్టడం , సంక్రాంతి ప్రత్యేక భోజనం వంటి కార్యక్రమాలు నిర్వహించారు . మరోవైపు మిర్చి పాటకు జీ తెలుగు మహిళా ప్రధాన పాత్రధారుల పర్ఫార్మెన్స్ ప్రతీ ఒక్కరినీ అలరిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

## 12,964 మందికి రూ.12.96కోట్లు జగనన్నతోడు




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): చిరు వ్యాపారులు సాంప్రదాయ కళాకారులు వీధి వ్యాపారాలు చేసుకునే వారికి జగనన్న తోడు ఎంతో ఊరట ఇస్తున్నదని జిల్లా కలెక్టర్ రవి పట్టణ శెట్టి తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం లో జరిగిన కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డీ వ్యాపారులపై ఆధారపడకుండా చిరు వ్యాపారులు వారి ఆదాయాలను మెరుగుపరుచుకోవడానికి ప్రభుత్వం రూ.10 వేల చొప్పున 0 వడ్డీకే బ్యాంకు రుణాలను జగనన్న తోడు పథకంలో అందిస్తున్నదని తెలిపారు. జిల్లాలో గత ఐదు విడతలుగా 94,597 మందికి రూ 97.01 కోట్లు రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆరో విడతతో మొత్తం 1,07,561 మందికి రూ 109.97 కోట్లు అయిందని తెలిపారు. గతంలో మంజూరు చేసిన వారిలో అర్హులైన 20, 441 మందికి రూ.34 లక్షల 12 వేల 646లు వారి బ్యాంకు ఖాతాలకు జమ చేస్తున్నట్లు చెప్పారు.

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ లో జగనన్న తోడు పథకం కింద చిరు వ్యాపారులు సాంప్రదాయ వృత్తిదారులకు 6వ విడతలో భాగంగా రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం పంపిణీ, గతంలో రుణాలు పొందిన వారి బ్యాంకు ఖాతాల్లో వడ్డీ జమ చేసే కార్యక్రమంలో ఆర్థిక సహాయం విడుదల చేశారు. లబ్ధిదారులు సకాలంలో తిరిగి చెల్లించాలన్నారు. అర్హులైన లబ్ధిదారులు ఇంకా ఎవరైనా ఉంటే వారు కూడా సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, అనంతరం వారికి కూడా లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పన కుమారి, డి ఆర్ డి ఎ పథక సంచాలకులు లక్ష్మీపతి, మెప్మా పథక సంచాలకులు సరోజిని, డి ఎల్ డి ఓ మంజులవాణి లబ్ధిదారులు పాల్గొన్నారు.




# బౌద్ధ మేళాను విజయ వంతము చేయాలి





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లాకే తల మానికమైన అత్యంత ప్రాచీన పురాతత్వ బౌద్ధ పర్యాటక కేంద్రం " బొజ్జన్న కొండ " వద్ద అనాదిగా సంక్రాంతి మరునాడు వచ్చే కనుమ పండుగ జాతర సందర్భముగ విశాఖ బౌద్ధ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 16 ఉదయం 9.30 గంటల నుండి మద్యాహ్నము 3 గంటల వరకు ఘనముగ నిర్వహించే " మహా బౌద్ధ మేళాకు బౌద్ధమత అభిమానులు, బౌద్ధ ఉపాసకులు, పర్యాటకులు ప్రజలు విచ్చేసి ఈ బౌద్ధ మేళాను విజయ వంతము చేయాలని విశాఖ బౌద్ధ సంఘాల సమాఖ్య ఆర్గనైజింగ్ ప్రచార కార్యదర్శి, మరియు స్థానిక సిద్దార్ధ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బల్లా నాగభూష ణము విజ్ఞప్తి చేశారు.

ఈ మహా బౌద్ధ మే ళా లో ముఖ్య అతిథిగా స్థానిక పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి వి.సత్యవతిగౌరవ అతిధులుగ ప్రముఖ వైద్యులు డాక్టరుకె.విష్ణుమూర్తి ,బుద్ధ భూమి మాసపత్రిక సంపాదకులు,రచయిత బొర్రా గోవర్ధన్ తదితర ప్రముఖులు పాల్గొంటారని, అలాగే ప్రముఖ విదేశీ బౌద్ధభిక్షువులు వెనరబుల్ అయుపాల మహా థేరో ( మయన్మార్..బర్మా) మరియు వెనరబుల్ బోధిహీన్ భంతేజీ ( శ్రీలంక) పాల్గొని బౌద్ధ స్తూపం వద్ద భగవాన్ బుద్ధునికిప్రత్యేక పూజలు,ప్రార్ధనలు నిర్వహించి తదుపరి సభా ప్రాంగణంలో తమ ధర్మ సందేశాన్ని అందిస్తారని నాగభూష ణము తెలియ చేసారు.ఇంకా బౌద్ధ పతాకాల తో కొండపైకి పంచ శీల శాంతిర్యాలీ ఉంటుందని అన్నారు..ప్రజానీకం అందరూ ఈబౌద్ధమేళా కు విచ్చేసి జయప్రదము చేయాలని బల్లా విజ్ఞప్తి చేశారు.






## ఆశా వర్కర్స్ ఆధ్వర్యంలో జీఓ నెం.1 రద్దు చేయాలని ధర్నా



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఆశా వర్కర్స్ ఆధ్వరంలో జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలని ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం జీవో నెంబర్ కాపీలను దగ్ధం చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని నుద్దేశించి ఆశ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పద్మావతి రమాదేవి సిఐటియు నాయకులు కే చిన్న మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు ఏ విధమైన ఆందోళన చేయకూడదని చేస్తే తగు చర్యలు తీసుకుంటామని జీవో నెంబర్ ఒకటిని విడుదల చేయడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒకటే డిమాండ్ చేయదలుచుకున్నాం గతంలో ఉన్నప్పుడు మీరు ఎవరు పర్మిషన్ తీసుకొని పాదయాత్రలు గౌడ్ స్పీకర్లు పెట్టి బహిరంగ సభలో నిర్వహించారు కాబట్టి అప్పుడు లేని ఆంక్షలు ఈ రోజున ఎందుకు కార్మికులు ప్రజలపై మీరు ఈ చట్టాల్ని జివో లనుతీసుకువస్తా ఉన్నారు కావున తండ్రి ఆశయాలని మీరు పరిగణలోకి తీసుకొని ప్రజల సంక్షేమ పాలన అందించాలి కార్మికులకు కనీస అవసరాలు తీర్చాలి అలాగే శ్రమకు తగ్గ వేతనం కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ప్రభుత్వానికి కార్మికులు ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు ముందు ఉన్నాయని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీరబాబు.ఎం . దుర్గా .బి. కరుణ బి నాగలక్ష్మి. అనంతలక్ష్మి .భువనేశ్వరి .కృష్ణవేణి. సత్యవాణి .తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రా శబరిమలలో 14న మకరజ్యోతి దర్శనం



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ జిల్లా శంఖవరం మండలం సిద్ధివారిపాలెం దివ్యక్షేత్రం ఆంధ్రాశబరిమలలో ఈ నెల శనివారం 14 భోగి పండుగ రోజున మకర జ్యోతి దర్శన భాగ్యం కలుగనుంది. సాక్షాత్తూ అయ్యప్పస్వామి ప్రతిరూపమైన మకరజ్యోతి దర్శనం భక్తులందరికీ కలుగజేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఆలయ ధర్మకర్తడా.కుసుమంచి శ్రీసత్యశ్రీనివాసరావు తెలియజేశారు. ఆ రోజు వేలాది మంది భక్త గణానికి సాక్షాత్తూ స్వామి అయ్యప్ప మూల విరాట్ స్వరూప ప్రతిరూప మకరజ్యోతి దర్శన భాగ్యం కలుగుతుంది. ఆంధ్రా శబరిమలగా ప్రసిద్ధి గాంచిన ఈ అయ్యప్ప ఆలయ ప్రాంగణం పరిసరాల్లో దర్శనమిచ్చే మకర జ్యోతికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఆలయం సమీపంలోని ఎత్తైన పర్వత శ్రేణులపై రాత్రి సమయంలో అయ్యప్ప అఖండ మకర జ్యోతి దర్శన భాగ్యం వేయి జన్మల పుణ్య ఫలంగా భావిస్తారు.సరిగ్గా 12 గంటలకు స్వామికి దివ్యాభరణాలను ధరింపజేసే 'తిరువాభరణ' ఘట్టం పేరుతో ఆలయం ప్రాంగణంలో ప్రత్యేకంగా అలంకరించిన పూల పల్లకిలో స్వామిని ఘనంగా ఊరేగిస్తారు.

ఆ సమయంలో స్వామి వారి ఆభరణాలు కాపాడటానికి ఒక గరుడ పక్షి తిరుగుతుంది. స్వామిని పలు ఆభరణాలతో అలంకరించి కర్పూర హారతి ఇచ్చే సమయంలోనే ఏటేటా ఎప్పుడూ మకర సంక్రాంతి రోజునే ప్రత్యక్షం అయ్యే అయ్యప్ప మకర జ్యోతి ఈ ఆలయానికి చుట్టూ ఉండే తూర్పు కనుమల శ్రేణిలోని తూర్పు దిశలో ఉండే పర్వతాలపై దర్శన మిస్తుంది. స్వామియే శరణం అయ్యప్ప అంటూ భక్తుల నోట వెలువడిన నామ సంకీర్తనతో శబరిగిరులు ఒక్క సారిగా మార్మోగుతాయి. స్వామి దర్శనానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నలు మూలల నుంచి మాల ధారణ చేసిన స్వాములు, సాధారణ భక్తులు, స్వామి వారి మండల పూజలు పూర్తి చేసుకున్న భక్త స్వాములు ఈ ఆంధ్రా శబరిమలకు చేరుకుంటారు. కాగా మకరజ్యోతి దర్శనం రోజు భక్తుల కోసం ఏర్పాట్లు చేసి, తీర్థ ప్రసాద సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ గురుస్వామి డా.కుసుమంచి శ్రీసత్యశ్రీనివాసరావు తెలియజేశారు. స్వామి, మకరజ్యోతి దర్శనం చేసుకొని అయ్యప్ప కటాక్షం పొందాలని కోరారు.

## టాలెంట్ టెక్నో స్కూల్‌లో ఘనంగా సంక్రాంతి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సాగర్‌నగర్‌లోని టాలెంట్ టెక్నో స్కూల్ (ప్లే స్కూల్‌లో) ఘనంగా సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. బాల బాలికలు సంక్రాంతి పండుగను ప్రతిబింబించే వస్త్రధారణతో ఈ కార్యక్రమంలో కేరింతలు కొట్టారు. ఉదయాన్నే పాఠశాల ప్రాంగణంలో భోగి మంట వేసి పిల్లలకు భోగిమంట ప్రాధాన్యతను ప్రిన్సిపాల్ వివరించారు. పిల్లలలో సంగటితత్వాన్ని, కలుపుగోలు తనాన్ని నేర్పించే ఉద్దేశ్యంతో వివిధ విద్యార్ధులు తీసుకువచ్చిన పండ్లను అన్నింటినీ కలిపి ఫ్రూట్ సాలాడ్‌గా (పండ్ల మిశ్రమం)గా మార్చి ఒకరికి ఒకరు, ఐకమత్యం అనే భావనలకు ఈ పండ్ల మిశ్రమం ప్రతీక అని, విద్యార్థులంతా భవిష్యత్తులో ఐకమత్యంతో ఒకే కుటుంబంలా కలిసిమెలిసి చదువుకుంటూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అధ్యాపకులు వారికి వివరించారు. బాలలకు మిఠాయిలు, పండ్ల రసాలు కూడా అందించి వారిలో ఉత్సాహాన్ని ఉరకలెత్తించారు. ఆద్యంతం పిల్లలు కేరింతలు కొడుతూ, గంతులు వేస్తూ పండుగను ఆనందంగా జరుపుకొన్నారు.

## ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** 74వ భారత గణతంత్రదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సమగ్రమైన ఏర్పాటు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు.

బుధవారం ఉదయం కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా కలెక్టర్ వివిధ శాఖల జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఈ నెల 26వ తేదీన స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ నందు జిల్లా స్థాయి భారత గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు చేపట్ట వలసిన ముందస్తు ఏర్పాట్లపై సమీక్షించి సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వేడుకల నిర్వహణకు పోలీస్ పెరేడ్ మైదానాన్ని, వేదికను, సాంప్రదాయ కవాతు దళాలను సిద్దం చేయాలని పోలీస్ శాఖను కోరారు. వేడుకల సందర్భంగా అన్ని జాగ్రత్తలతో, అంతరాయాలు లేని విద్యుత్ సరఫరా చేయాలని ట్రాన్స్కో అధికారులకు, మైదానంలో పరిశుభ్రత, త్రాగునీటి సరఫరా ఏర్పాట్లు చేపట్టలాని జిల్లా పంచాయితీ అధికారికి సూచించారు. ఉద్యానవన శాఖ, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ల సమన్వయంతో వేదిక, గ్యాలరీలను పుష్పాలు, మొక్కలతో సుందరీకరించాలని కోరారు. వేడుకలలో వివిధ ప్రభుత్వ శాఖలు తమ తమ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల సమాచారంతో శకటాలను, స్టాళ్లను ప్రదర్శించాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి అత్యవసర, ప్రధమ చికిత్సా సేవలను అందుబాటులో ఉంచాలని సూచించారు. పాఠశాల విద్యార్థులతో దేశ భక్తి పూరితమైన సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖాధికారిని ఆదేశించారు. వేడుకలకు హాజరైయ్యే ప్రముఖులు, ఆహ్వానితులకు సముచిత ఆతిథ్యం, ఆహూతులకు కుర్చీలు, షామియానాలు ఏర్పాటు చేయాలని కాకినాడ ఆర్డిఓను ఆదేశించారు. పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాట్లను పర్యవేక్షించాలని, జిల్లా ప్రగతి సమాచారంతో ముఖ్యఅతిధి ప్రసంగ పత్రికలు సిద్దం చేయాలని సమాచార శాఖ అధికారులను ఆదేశించారు. గణతంత్రదినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులను సత్కరించేందుకు శాఖల వారీగా నిర్దేశిత నమూనాలో ప్రతిపాదనలను ఈ నెల 16వ తేదీ లోపున సమర్పించాలని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కె.శ్రీధరరెడ్డి, ఎఎస్పి బి.సత్యన్నారాయణ, కాకినాడ ఆర్డిఓ బి.వి.రమణ, డిపిఓ విక్టర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పెదమరికి గ్రామ పంచాయతీ కి పతకాల పంట



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పెదమరికి గ్రామ పంచాయతీ కి 6వ రిపబ్లిక్ కప్ నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ 2023 పోటీలలో వెండి, రజతం పతకాలు దక్కాయి.మహారాష్ట్ర రాష్ట్రం సికొకాయ్ కరాటే ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో జరిగిన కరాటే పోటీలలో పార్వతీపురం మండల కేంద్రం పెదమరికి గ్రామ క్రీడాకారులు ముద్దాడ కార్తికేయ, మసియా యువ తేజ లకు లివెండిలి పతాకాన్ని , బొండపల్లి తరుణ్ రాజ్, కొండగొర్రి ఆకాష్ రజత పతాకాన్ని సాధించారు. ఈ సందర్భంగా కోచ్ పి.సాగర్ మాట్లాడుతూ కరాటే లో గ్రామానికి వెండి,రజత పతకాలు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ వై.సింహాచలం మాట్లాడుతూ క్రీడా రంగం లో పార్వతీపురం మన్యం జిల్లా క్రీడాకారులు ఎప్పుడూ ముందంజలో ఉంటారని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ హెచ్.గంగమ్మ క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆర్.సోమ శేఖర్,టి. పకీర్ నాయుడు, అసిస్టెంట్ కోచ్ ఎం.వీరన్న,గ్రామ పెద్దలు యం.పి.యు.పి స్కూల్ సిబ్బంది తదితరులు క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.






VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488